
# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

తెలంగాణ సంపుటి : 2 సంచిక : 207 ఎడిటర్ : వి. శ్రీనివాసరావు పేజీలు :8 ఆదివారం 19 అక్టోబర్ 2025

# బంద్ ప్రశాంతం

**బీసీ రిజర్వేషన్ల పోరు..**

**తెలంగాణలో నిలిచిన బస్సులు**

- స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు బీసీల పట్టు
- 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో తెలంగాణ బంద్‌కు పిలుపు
- రాష్ట్రవ్యాప్తంగా డిపోలకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు
- బంద్‌కు బీఆర్ఎస్ సహా పలు పార్టీలు, సంఘాల మద్దతు
- మూతపడిన దుకాణాలు.. స్తంభించిన జనజీవనం



హైదరాబాద్

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రధాన డిమాండ్‌తో తెలంగాణలో ఈరోజు బంద్ కొనసాగుతోంది. బీసీ సంఘాలు 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఇచ్చిన పిలుపునకు రాష్ట్రవ్యాప్తంగా అనూహ్య స్పందన లభించింది. బంద్ ప్రభావంతో ప్రజా రవాణా వ్యవస్థ - మిగతా3లో



## సింగరేణి ఉద్యోగులందరికీ

# దీపావళి బోనస్



- ఒకోక్క కార్మికుడికి లక్ష మూడు వేల చెల్లింపు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- కార్మికుల ఖాతాలో బోనస్ చెల్లింపునకు యాజమాన్యం సర్క్యులర్ విడుదల
- తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా ఉన్న సింగరేణి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయూత అందిస్తోంది

హైదరాబాద్

దీపావళి బోనస్ కోసం 400 కోట్లు వెచ్చించనున్న సింగరేణి. అక్టోబర్ 18వ తేదీన కార్మికుల ఖాతాలో బోనస్ చెల్లింపునకు యాజమాన్యం సర్క్యులర్ విడుదల. దీపావళికి ముందు సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం మరొక తీపి కబురు. దీపావళి బోనస్ గా పిలుచుకునే పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ పి.ఎల్.ఆర్, స్కీం బోనస్ కింద ఒక్కొక్క కార్మికునికి 1.03 లక్షల రూపాయల బోనస్ ను చెల్లింపునకు సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. సింగరేణి ఉద్యోగులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా - మిగతా3లో



## జీఎస్టీ ధమాకాతో రికార్డు స్థాయిలో కొనుగోళ్లు

- సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగింది
- జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టాం
- దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోంది
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

# రేవంత్ రెడ్డి అసహనం



**అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం**


**ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళైనా కొందరు అధికారుల తీరులో మార్పు రాలేదు**

**సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు**

- అభివృద్ధి పనుల అమలులో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు
- సీఎస్, సీఎంవో కార్యదర్శులతో ముఖ్యమంత్రి సమావేశం
- సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దని హితవు
- ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలి
- కీలక దస్త్రాలు, పనులు ఎక్కడా ఆగిపోవడానికి వీల్లేదు
- కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలి
- ఇకపై సీఎస్, సీఎంవో అధికారులు ప్రతివారం నివేదికలు అందించాలి

హైదరాబాద్

ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులను అమలు చేయటంలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని అధికారుల్ని ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. అన్ని విభాగాల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగ అధిపతులను హెచ్చరించారు సీఎం రేవంత్. ' ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి - మిగతా3లో



## ఆ బిల్లుపై కేంద్రం మనసు పెడితేనే

# బీసీలకు న్యాయం

- ఆమనగల్లులో బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బంద్
- బంద్‌కు మద్దతు ప్రకటించిన మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే నారాయణరెడ్డి
- 42% బీసీ రిజర్వేషన్లకు కేంద్రమే అడ్డంకి అని మంత్రి ఆరోపణ

హైదరాబాద్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, కావాలనే అడ్డుపడుతోందని రాష్ట్ర మంత్రి - మిగతా3లో

## కొత్త ముసుగులో 'జంగల్‌రాజ్'



- "గత పాలనలో బిహార్ ఓ గుంతలా మారింది
- 20 ఏళ్లలో దీన్ని పూడ్చాం. ఇప్పుడు బలమైన పునాదులపై నిర్మాణాలు చేపడతాం
- కొత్త ముసుగు ధరించి.. ఆటవిక రాజ్యాన్ని తిరిగి తీసుకురావాలని ఆశిస్తున్నవారిని ఓటర్లు నమ్మొద్దు : కేంద్ర మంత్రి అమిత్ షా

## పాక్‌లోని ప్రతి అంగుళం.. బ్రహ్మోస్ రేంజ్‌లోనే



- భారతీయ సైనిక బలగాలకు బ్రహ్మోస్ ఓ పిల్లర్‌లా మారింది
- కలలను నిజం చేసే పరిస్థితి ఏర్పడింది
- మిస్సైల్ ఇంటిగ్రేషన్, టెస్టింగ్, ఫైనల్ క్వాలిటీ చెకింగ్‌కు కావాల్సిన అన్ని ఆధునిక సదుపాయాలు ఉన్నాయి
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# మద్యం దుకాణాల దరఖాస్తులకు భారీ స్పందన



హైదరాబాద్

మద్యం దుకాణాల దరఖాస్తులకు భారీ స్పందన వచ్చింది. నిన్నటి వరకు 50 వేల దరఖాస్తులు వచ్చాయి. ఈ రోజు మరో 50 వేల దరఖాస్తులు వస్తాయని ఎక్సైజ్ శాఖ అంచనా. ఒక్కో దరఖాస్తుకు మూడు లక్షల రూపాయలుగా - మిగతా3లో

# జీఎస్టీ ధమాకాతో రికార్డు స్థాయిలో కొనుగోళ్లు




ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

**రైతులకు బ్యాంకులు రుణాలు ఎందుకు ఇవ్వవంటే..**

భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి, గ్రామీణ అభివృద్ధిని పెంచడానికి వ్యవసాయ రుణాలు చాలా ముఖ్యం. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంకులను వ్యవసాయ రుణాలు పెంచాలని తరచుగా ఆదేశిస్తున్నారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు సకాలంలో రుణం అందడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు, రైతుల జీవనోపాధికి కీలకం. అయితే ఈ దిశగా కేంద్రం చేస్తున్న కృషికి అనుగుణంగా బ్యాంకులు వీటి పంపిణీని ఆశించినంతగా పెంచడం లేదు. అందుకు కొన్ని సవాళ్లను ఎదురవుతున్నాయనే వాదనలున్నాయి.

**నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్ భయం**

వ్యవసాయ రంగంలో అతివృష్టి, అనావృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వాల రుణమాఫీ పథకాల ప్రకటన కారణంగా రుణాలు తిరిగి చెల్లించడంలో విఫలమయ్యే ప్రమాదం ఉంటుంది. దీని ఫలితంగా బ్యాంకులకు మొండి బకాయిలు పెరిగే అవకాశం ఉంది. పెద్ద పరిశ్రమల మొండి బకాయిలతో పోలిస్తే రైతుల మొండి బకాయిలు తక్కువగా ఉన్నప్పటికీ బ్యాంకులకు ఇది ఆందోళనగా మిగిలిపోతుంది.

**రుణాల దుర్వినియోగం**

కొందరు రుణగ్రహీతలు వ్యవసాయం పేరుతో బంగారం తాకట్టు రుణాలు తీసుకుని వాటిని రియల్ ఎస్టేట్ లేదా ఇతర వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం (ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో) బ్యాంకు అధికారులు తనిఖీల్లో గుర్తిస్తున్నారు. దీనివల్ల రుణం పొందిన ప్రయోజనం నెరవేరకపోవడం, రాయితీ వడ్డీ పథకాలు దుర్వినియోగం అవుతున్నాయి. ఈ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ఆర్‌బీఐ కఠిన మార్గదర్శకాలు తీసుకువచ్చింది.

**పూచీకత్తు సమస్యలు**

చిన్న, సన్నకారు రైతులకు, కౌలు రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు లేకపోవడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి. కౌలు రైతుల విషయంలో సరైన ధ్రువీకరణ వ్యవస్థ లేకపోవడంతో వారికి రుణాలు అందడం లేదు.

వ్యవసాయ క్షేత్రాల పరిశీలన సవాళ్లు

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రుణాల పంపిణీ తర్వాత అవి నిజంగా వ్యవసాయ అవసరాలకు వాడుతున్నారా లేదా అని తనిఖీ చేయాలి. అందుకు బ్యాంకులకు తగినంత మానవ వనరులు, మౌలిక సదుపాయాలు లేకపోవడం ఒక సమస్యగా ఉంది.

**రుణమాఫీ జాప్యం**

గత ప్రభుత్వాల హయాంలో రుణమాఫీ పథకాలు ప్రకటించినప్పటికీ వాటి అమలులో జాప్యం జరుగుతుంది. దానివల్ల రైతులు పాత రుణాలను రెన్యూవల్ చేసుకోలేకపోతున్నారు. దీని ఫలితంగా బ్యాంకులు కొత్త రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి.

# మా త్యాగాలను అర్థం చేసుకోలేదు

## అఫ్గాన్‌తో ఘర్షణల వేళ వాపోయిన పాక్ మంత్రి

అఫ్గానిస్థాన్-పాకిస్థాన్ మధ్య ఘర్షణలు మరోసారి భగ్గుమన్నాయి. ఈ రెండు దేశాల మధ్య శుక్రవారం సాయంత్రం కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన నేపథ్యంలో పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ అఫ్గాన్‌కు వార్నింగ్ ఇచ్చారు అలాగే తమ త్యాగాలను తాలిబన్ ప్రభుత్వం అర్థం చేసుకోలేదన్నారు. ఈ సందర్భంగా మరోసారి భారత్‌పైనా ఆరోపణలు చేశారు. "ఇకనుంచి నిరసన తెలియజేయడాలు, శాంతి కోసం పిలుపునివ్వడాలు ఉండవు. కాబుల్‌లో మా ప్రతినిధుల బృందం పర్యటించదు. ఉగ్రవాదానికి మూలం ఎక్కడ ఉన్నా.. భారీ మూల్యం చెల్లించక తప్పదు భారత్‌కు కాబుల్ అనుబంధ సంస్థలా వ్యవహరిస్తోంది. రెండూ కలిసి పాక్‌కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నాయి. తెహ్రీకీ తాలిబన్ పాకిస్థాన్ కూడా ఈ కుట్రలో భాగమవుతుంది. ఇప్పుడు అఫ్గాన్‌ను పాలిస్తున్నవారు (తాలిబన్లు) ఒకప్పుడు మాపై ఆధారపడ్డారు. మా దేశంలో



తలదాచుకున్నారు. అఫ్గాన్‌తో గతంలో మాదిరిగా సంబంధాలు కొనసాగించలేం" అని సామాజిక మాధ్యమాల వేదికగా వ్యాఖ్యలు చేశారు. "మా దేశంలో నివసిస్తోన్న అఫ్గాన్ ప్రజలు వారి స్వదేశానికి వెళ్లిపోవాలి. వారికి ఇప్పుడు వారి సొంత ప్రభుత్వం ఉంది. మా వనరులు మా ప్రజల కోసం మాత్రమే. కొన్నేళ్లుగా మేం ఎన్నో త్యాగాలు చేసినప్పటికీ.. కాబుల్ నుంచి సానుకూల స్పందన రాలేదు" అని మంత్రి వాపోవడం గమనార్హం. ఇదిలాఉంటే.. శుక్రవారం రాత్రి అఫ్గాన్‌పై పాక్ వైమానిక దాడులు నిర్వహించింది. ఈ ఘటనలో 10 మంది మరణించినట్లు తెలుస్తోంది. వారిలో ముగ్గురు క్రికెటర్లు ఉన్నారని అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డ్ వెల్లడించింది. తాజా దాడులతో 48 గంటల కాల్పుల విరమణ ఒప్పందం వీగిపోయింది. ఇప్పుడు రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు ఏస్థాయికి చేరతాయోననే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇదిలాఉంటే.. అఫ్గాన్‌కు భారత్ సహకరిస్తోందంటూ పాక్ ఝం/లిపదేపదే చేస్తోన్న ప్రేలాపనలకు మన విదేశాంగ శాఖ గట్టి కౌంటర్ ఇచ్చింది. తన అంతర్గత వైఫల్యాలకు పొరుగు వారిని నిందించటం ఆ దేశానికున్న అలవాటని మండిపడింది.

# చిమ్మ చీకటిలో ఢిల్లీ..!

చీకటి.. ఢిల్లీ నగరానికి బాగా అలవాటైపోయింది. ఎన్ని చర్యలు చేపట్టినా ఢిల్లీలో 'చీకటి'ని తగ్గించలేకపోతున్నాయి ప్రభుత్వాలు. దీనికి కారణం గాలి కాలుష్య తీవ్రత అదుపులో లేకపోవడమే. దాంతో మరొకసారి ఢిల్లీని చిమ్మ చీకటి అల్లేసింది. దీపాల పండుగ దీపావళి రాకముందే దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం చుట్టుముట్టింది. గాలి నాణ్యత అత్యంత ప్రమాదకర స్థాయికి దిజారిపోవడంలో ప్రజలు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఢిల్లీ-జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) వ్యాప్తంగా వాయు కాలుష్యం 'చాలా ప్రమాదకరం' కేటగిరీకి చేరింది. ఈ పరిస్థితి తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాయు కాలుష్య నియంత్రణ మండలి తెలిపిన వివరాల ప్రకారం గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 301 నుంచి 400 మధ్య ఉన్నప్పుడు దానిని 'చాలా ప్రమాదకరం'గా పరిగణిస్తారు. ప్రస్తుతం ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఏక్యూఐ 300 మార్కును దాటేసింది. ఘజియాబాద్‌లోని లోనిలో అత్యధికంగా 339గా నమోదయ్యింది. నోయిడా సెక్టార్ 125లో 358కి చేరింది. అలాగే ఆనంద్ విహార్ (335), వజీర్‌పూర్ (337) ప్రాంతాల్లో కూడా వాయు కాలుష్యం తీవ్ర స్థాయికి చేరింది.



ప్రమాదకర స్థాయికి చేరిన వాయు కాలుష్యాన్ని అదుపులోకి తెచ్చేందుకు అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) తొలి దశను అమలులోకి తెచ్చారు. ఈ దశలో నిర్మాణ, కూల్చివేతల పనులను నిలిపివేయాల్సి ఉంటుంది. అలాగే డీజిల్ జనరేటర్ల వాడకంపై నిషేధం లాంటి ఆంక్షలు విధించారు. కాలుష్యం మరింత పెరిగిన పక్షంలో రెండో దశ కింద అధికారులు మరిన్ని కఠినమైన చర్యలను చేపట్టనున్నారు. ఓజోన్, పీఎం10 రేణువుల సాంద్రత వాతావరణంలో పెరగడమే ఈ కాలుష్యానికి ప్రధాన కారణమని నిపుణులు తెలిపారు. గాలి వేగం తక్కువగా ఉండటానికి తోడు ఉష్ణోగ్రతల్లో మార్పుల కారణంగా కాలుష్య కారకాలు గాలిలోనే నిలిచిపోతున్నాయని వారు చెబుతున్నారు. కాలుష్యంతో నిండిన గాలిని పీల్చడం వల్ల చిన్నారులు, వృద్ధులతో పాటు శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు తీవ్రమైన ఆనారోగ్య సమస్యల బారిన పడతారని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలు వీలైనంత వరకు బయటకు వెళ్లకూడదని, ఒకవేళ తప్పని సరిగా వెళ్లాల్సి వస్తే మాస్కులు ధరించాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే ఇళ్లలో ఎయిర్ ప్యూరిఫైయర్లు వాడాలని చెబుతున్నారు.


## కొత్త ముసుగులో 'జంగల్‌రాజ్'



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిహార్‌లో ప్రచారం వేడెక్కుతోంది. ఈ క్రమంలోనే స్థానికంగా ఆర్జేడీ నేతృత్వంలోని ప్రతిపక్ష 'ఇండియా' కూటమిపై కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శలు గుప్పించారు. కొత్త ముసుగు ధరించిన 'జంగల్‌రాజ్ (ఆటవిక రాజ్యం)'గా పేర్కొన్నారు. రాష్ట్రంలో మరోసారి ఎన్డీయే సర్కారు అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మాజీ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ స్థాపించిన జన్ సురాజ్ పార్టీ గురించి ఎన్నికల ఫలితాల అనంతరం మాట్లాడదామంటూ ఓ వార్తాసంస్థ కార్యక్రమంలో వ్యంగ్యంగా స్పందించారు. ఇన్నేళ్లు ప్రజాసమస్యలను పట్టించుకోని ఎన్డీయే సర్కారు.. ఎన్నికలకు ముందు అనేక ఉచితాలను ప్రకటించిందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను అమిత్ షా ఖండించారు. "ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుంది. కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారో.. ఎవరు ఎక్కడినుంచి పోటీ చేస్తారో వారికే తెలియదు" అని ఎద్దేవా చేశారు. మోదీ ప్రధాని అయినప్పటినుంచి బిహార్‌లో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. కిడ్నాప్‌లు, కులాల ఘర్షణలకు తెరపడిందని ఇక్కడి పౌరులే అంగీకరిస్తారన్నారు.

"గత పాలనలో బిహార్ ఓ గుంతలా మారింది. 20 ఏళ్లలో దీన్ని పూడ్చాం. ఇప్పుడు బలమైన పునాదులపై నిర్మాణాలు చేపడతాం. కొత్త ముసుగు ధరించి.. ఆటవిక రాజ్యాన్ని తిరిగి తీసుకురావాలని ఆశిస్తున్నవారిని ఓటర్లు నమ్మొద్దు. బిహార్‌లో పరిశ్రమల ఏర్పాటుకు సరిపడా భూములు లేకపోవచ్చు. కానీ.. నాణ్యమైన శ్రామిక శక్తి ఉంది. రాష్ట్రాన్ని 'ఏఐ' హబ్‌గా మార్చాలనుకుంటున్నాం" అని అమిత్ షా వ్యాఖ్యానించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా భాజపా 101 స్థానాల్లో పోటీ చేయనున్న విషయం తెలిసిందే. వచ్చే నెల 6, 11వ తేదీల్లో రెండు దశల్లో పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## పాక్‌లోని ప్రతి అంగుళం.. బ్రహ్మోస్ రేంజ్‌లోనే



**లక్నో:** పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం.. బ్రహ్మోస్ మిస్సైల్ రేంజ్‌లోనే ఉన్నట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఇక ఆపరేషన్ సింధూర్ సమయంలో జరిగింది కేవలం ట్రైలర్ మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. లక్నోలోని సరోజిని నగర్‌లో ఉన్న బ్రహ్మోస్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన రాజ్‌నాథ్ అక్కడ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. భారతీయ సైనిక బలగాలకు బ్రహ్మోస్ ఓ పిల్లర్‌లా మారిందన్నారు. ఇది దేశ విశ్వాస సామర్థ్యాన్ని పెంచిందన్నారు. కలలను నిజం చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్‌లో తయారీ అయిన ఫస్ట్ బ్యాచ్ క్షిపణలకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ పచ్చజెండా ఊపారు. ఈ కార్యక్రమంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ నుంచి ఫస్ట్ బ్యాచ్ మిస్సైల్ సిస్టమ్ విజయవంతంగా తయారీ అయ్యినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను మే 11వ తేదీన ప్రారంభించారు. మిస్సైల్ ఇంటిగ్రేషన్, టెస్టింగ్, ఫైనల్ క్వాలిటీ చెకింగ్‌కు కావాల్సిన అన్ని ఆధునిక సదుపాయాలు ఉన్నాయి. విజయవంతంగా టెస్టింగ్ జరిగిన తర్వాత, ఆ మిస్సైళ్లను భారత సైనిక దళాలు మోహరించనున్నాయి. లక్నోలో జరిగిన కార్యక్రమానికి డిప్యూటీ సీఎం బ్రజేశ్ పాతక్, మంత్రినంద గోపాల్ గుప్తా నంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎస్‌ఎస్ మార్చ్‌కు హాజరైన పంచాయతీ అధికారి సస్పెండ్



**న్యూఢిల్లీ:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)నిర్వహించిన మార్చ్‌లో పాల్గొన్న అధికారిపై సస్పెన్షన్ వేటు పడింది. కర్నాటకలోని రాయ్‌చూర్ జిల్లాలోగల సిర్వార్ తాలూకాలో ప్రభుత్వ అధికారిగా పనిచేస్తున్న కేపీ ప్రవీణ్ కుమార్‌ను గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ (ఆర్‌డీపీఆర్) విభాగం సస్పెండ్ చేసింది. ఆయన లింగ్‌సుగూర్‌లో జరిగిన ఆర్ఎస్ఎస్ శతాబ్ది రూట్ మార్చ్‌లో ఆ సంస్థ యూనిఫారం ధరించి పాల్గొన్నారు. ఫలితంగా ఆయన సస్పెన్షన్‌కు గురయ్యారు. ఐఏఎస్ అధికారిణి అరుంధతి చంద్రశేఖర్ జారీ చేసిన సస్పెన్షన్ ఉత్తర్వులో కేపీ ప్రవీణ్ కుమార్.. కర్ణాటక సివిల్ సర్వీసెస్ (ప్రవర్తన) నియమాలు, 2021లోని మూడవ నియమం ఉల్లంఘించారని పేర్కొన్నారు. ఈ నిబంధనల ప్రకారం ప్రభుత్వ అధికారులు రాజకీయ తటస్థత, క్రమశిక్షణ, తగిన ప్రవర్తనను కలిగివుండాలి. కుమార్‌పై డిపార్ట్‌మెంటల్ విచారణ జరిగే వరకు ఆయనకు జీవనాధార భత్యం అందిస్తారు. కర్ణాటక ప్రభుత్వం-ఆర్ఎస్ఎస్ మధ్య ఇటీవలి కాలంలో చోటుచేసుకున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ క్రమశిక్షణా చర్య తీసుకోవడం గమనార్హం. ప్రభుత్వ సంస్థలలో ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను నిషేధించాలని,సంస్థతో సంబంధం ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐటీ, ఆడీపీఆర్ మంత్రి ప్రియాంక్ ఖర్గే ఇటీవల ముఖ్యమంత్రిని కోరారు. కేపీ ప్రవీణ్ కుమార్‌పై సస్పెన్షన్ వేటువేయడాన్ని మంత్రి ఖర్గే సమర్థించారు. ఏ మతాన్నీ లక్ష్యంగా చేసుకోలేదని పేర్కొన్నారు. కాగా బీజేపీ ఈ సస్పెన్షన్‌ను ఖండించింది. ఇది రాజకీయ ప్రేరేపితమని, హిందూ సంస్థలపై కాంగ్రెస్ అసహనాన్ని కలిగి ఉందని ఆరోపించింది.

## పాక్- అఫ్గాన్ ఘర్షణలు.. వాటిని ఆపడం నాకు చాలా తేలిక: ట్రంప్

కాల్పుల విరమణ అనంతరం పాకిస్థాన్-అఫ్గానిస్థాన్ మధ్య ఘర్షణలు భగ్గుమన్నాయి. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. వాటి మధ్య సంఘర్షణలను ఆపడం తనకు తేలికన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తో కలిసి ట్రంప్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పాక్- అఫ్గాన్ మధ్య నెలకొన్న ఘర్షణల గురించి ప్రస్తావించారు. అఫ్గాన్‌పై పాక్ దాడి చేసిందనే విషయం తనకు అర్థమైందన్నారు. ఈ సంఘర్షణను పరిష్కరించాల్సి వస్తే.. అది తనకు చాలా సులభమన్నారు. అదే సమయంలో తాను యూఎస్‌ను పాలించాలన్నారు. అయినప్పటికీ.. యుద్ధాలను ఆపడం అంటే తనకు చాలా ఇష్టం అని వ్యాఖ్యానించారు. ఎందుకంటే ప్రజల ప్రాణాలు కోల్పోకుండా ఆపడం తనకు నచ్చుతుందన్నారు. ఈసందర్భంగా తాను ఇప్పటికే లక్షల మంది ప్రాణాలు కాపాడానని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా తాను ఎనిమిది యుద్ధాలు కొనసాగకుండా ముగించానని ట్రంప్ ఉద్ఘాటించారు.

# బీసీ కుల సంఘాల బంద్ ప్రశాంతం

**బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి తోటకూర వజ్రేష్ యాదవ్**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, రిపోర్టర్ జి నరహరి (శుభోదయం న్యూస్):




తెలంగాణ లో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల కోసం విడుదల చేసిన జీవోకు చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని కోరుతూ శనివారం చేపట్టిన బీసీ బంద్ ప్రశాంతంగా ముగిసింది. బోడుప్పల్ కార్పొరేషన్ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి అధ్వర్యంలో బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం నుండి ఉప్పల్ డిపో వరకు నిర్వహించిన ర్యాలీ అనంతరం డిపో వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమంలో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశాలు కల్పించేలా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నేతృత్వంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్వర్యంలో జీవో నెంబరు 9 ను విడుదల చేసి ఎన్నికలకు సిద్ధం కాగా కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా చట్టబద్ధత కల్పించకుండా తాత్సారం చేస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం తరుణ్ గౌడ్, పీరజాదిగూడ మాజీ డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్లు బొమ్మకు కళ్యాణ్, రసాల వెంకటేష్ యాదవ్, కొత్త చందర్ గౌడ్, సింగిరెడ్డి పద్మ రెడ్డి, బింగి జంగయ్య యాదవ్ చీరాల నరసింహ, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ పరిధిలోని సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





రామగుండం మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):

రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని అబ్దుల్ కలాం ఏరియా నుండి కళ్యాణ్ నగర్ ఉల్లిగడ్డల బజార్ వరకు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సెంటర్ లైటింగ్ ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు 25 లక్షల టి యు ఎఫ్ ఐ డి సి నిధుల సహకారంతో చేపట్టబడింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రజలకు మరింత వెలుగు, రహదారులపై భద్రత కల్పించడం, రాత్రి వేళల్లో సౌకర్యవంతమైన వాతావరణం అందించడం కోసం సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రామగుండం పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, క్రమంగా అన్ని డివిజన్లలో కూడా ఆధునిక సదుపాయాలను అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## టపాసుల గోదాంలో అగ్నిప్రమాదం

సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి అనిల్(శుభోదయం న్యూస్):



సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం సంగుపేట శివారులో ఏర్పాటు చేసిన కటకం వేణుగోపాల్ కు చెందిన టపాసుల గోదాంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. భారీ శబ్దంతో పేలుళ్లు సంభవించగా మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో అక్కడ పనిచేసే వారు స్థానికులు భయంతో పరుగులు తీశారు. స్థానికులు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు, అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలు ఆర్పారు.గోదాంలో తగిన జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం వలన ఈ ప్రమాదం సంభవించిందని స్థానికులు అంటున్నారు.

## నేడు రామాయంపేట ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

రామాయంపేట(శుభోదయం న్యూస్):



మెదక్ జిల్లా రామాయంపేట ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం ఉదయం 10 గంటలకు మెదక్ రోడ్డులోని శ్రీకర ఫంక్షన్ హాల్‌లో జరగనుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా (టీయూడబ్ల్యూజే) జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాల్ చారి హాజరవుతున్నారని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మద్దెల సత్యనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా (టీయూడబ్ల్యూజే) రామాయంపేట ప్రెస్‌క్లబ్‌లో కొత్తగా చేరిన నూతన కార్యవర్గ సభ్యులకు ఘన సత్కార సన్మానం నిర్వహించనున్నట్లు అయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా కమిటీ సభ్యులు,ప్రముఖ పాత్రికేయులు ప్రజాప్రతినిధులు తదితరులు హాజరుకానున్నారని అయన తెలియపరచారు.

# తెలంగాణ బీసీ జేఏసీ పిలుపు మేరకు రామాయంపేట సంపూర్ణంగా బంద్





రామాయంపేట(శుభోదయం న్యూస్):

బీసీ రిజర్వేషన్ 42 శాతం సాధన కోసం తెలంగాణ బీసీ జేఏసీ పిలుపు మేరకు మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన బంద్ ఫర్ జస్టిస్ సంపూర్ణంగా విజయవంతమైంది. రామాయంపేట పట్టణంలో బంద్‌కు ప్రజలతో పాటు వివిధ వృత్తి,వ్యాపార,కుల సంఘాలు పూర్తి మద్దతు తెలిపాయి.ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు బీసీ జేఏసీ ఇచ్చిన బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపారు.అలాగే రాజకీయ నాయకులు చౌదరి సుప్రభాత రావు,సరాపు యాదగిరి,పల్లె రామచంద్రం గౌడ్,పల్లె జితేందర్ గౌడ్,వెలుముల సిద్ధరాములు,రాగి రాములు,మాసాయిపేట మల్లేశం,పాతూరి రాజు,భూమా కిషన్ రెడ్డి,రెడ్డమైన నరేష్, అల్లాడి వెంకటేష్,వినయ్ సాగర్,జొన్నల భరత్ తదితరులు బంద్ విజయవంతానికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కుల సంఘం,వాణిజ్య సంఘం, యువజన సంఘం సమగ్రంగా పాలు పంచుకోవడంతో మెదక్ నియోజకవర్గంలో బంద్ 100 శాతం విజయవంతంగా ముగిసిందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ పట్నం చంద్రశేఖర్,బీసీ సంఘం గౌరవ అధ్యక్షుడు మెట్టు గంగారం జిల్లా కోశాధికారి సుంకోజు దామోదర్ చారి జిల్లా యూత్ అధ్యక్షుడు పోచమ్మల గణేష్,జిల్లా ఉపాధ్యక్షుడు చింతల శేఖర్ సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, సీనియర్ ధర్మారం అధ్యక్షుడు పిట్ల శ్రీశైలం,అశ్విని శ్రీనివాస్,ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్టి రాజు,పట్టణ అధ్యక్షులు పచ్చుంటి రాము మానేగల రామకృష్ణయ్య,జయరాములు వర్తక వాణిజ్య వ్యాపారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

రామాయంపేట(శుభోదయం న్యూస్):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద 7వ వార్డు గోల్పర్తి గ్రామంలో పాతోల్ల మహేష్ రోజాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రం సత్యం ఆధ్వర్యంలో సాదుల పరుశురాం రొయ్యల స్వామి సాదుల కనకరాజ్ పచ్చుంటి రాము కుమ్మరి స్వామి పాతోల్ల నరేష్ అనిత లు ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ శుభ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సొంతింటి కల సహకారం చేసుకోవడానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇల్లు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్యులకు స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ లో శాంతి యుతంగా బిసి బంద్

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, రిపోర్టర్ జి నరహరి (శుభోదయం న్యూస్):




జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీసీ కుల సంఘాలు చేపట్టిన తెలంగాణ రాష్ట్ర బిసి బంద్ ను శాంతి యుతంగా ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బీసీ కుల సంఘలా నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు అన్ని రాజకీయ పార్టీల బీసీ కుల నాయకులు బందులో పాల్గొని బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ పరమర్శించిన వంగ రాజేశ్వర్ రెడ్డి

సిద్దిపేట జిల్లా, ప్రతినిధి(శుభోదయం న్యూస్):




చిన్నకోడూరు మండలం గంగాపూర్ గ్రామంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల అనారోగ్య సమస్యలతో మరణించిన ఆయన తండ్రి ఎర్రోళ్ల విజ్జయ్య గారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## బీసీల ధర్నా కార్యక్రమానికి మద్దతు తెలిపిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

రామాయంపేట(శుభోదయం న్యూస్):



తెలంగాణ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలంటూ తెలంగాణ బిసి జేఏసీ బంద్ కు పిలుపును ఇచ్చిన నేపథ్యంలో శనివారం రామాయంపేట పట్టణంలోని మెదక్ చౌరస్తాలో బీసీలు ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు కూడా బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటుందన్నారు.అదేవిధంగా అన్ని విధాలుగా దళితులకు బీసీలకు న్యాయం చేసే విధంగా మేము పనిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బందుకు సంపూర్ణ మద్దతు తెలిపిన వ్యాపారవేత్తలు, పలు సంఘాలు సంఘాలు

పినపాక, నియోజకవర్గం రిపోర్టర్ - ఎం కృష్ణంరాజు (శుభోదయం న్యూస్):



బూర్గంపాడు టౌన్ మండల బందుకు వివిధ వ్యాపార నేతలు సంఘాలు మాకు పూర్తిగా మద్దతు ప్రకటించిన అఖిలపక్ష నాయకులకు అభినందనలు తెలుపుతూ మీ మన బూర్గంపాడు మండల బీసీ సంఘం మండల అధ్యక్షుడు దాసరి సాంబ బూర్గంపాడు మండల ఉపాధ్యక్షుడు చెప్పరాజు.

## వాసన్ ఆసుపత్రిలో ప్రత్యేక డ్రైవ్

**సికింద్రాబాద్ :** దీపావళి పండుగ అంటేనే టపాసుల మోత..అందులోనూ చిన్నారులు, పిల్లలు దీపావళి వేళ వివిధ రకాల టపాసులు పేలుస్తూ సందడిగా జరుపుకుంటారు. అదే సమయంలో జాగ్రత్తలు పాటించక కళ్లలో నిప్పురవ్వలు పడి చిన్నారులు, గాయాలపాలవుతుంటారు. దీపావళి పండుగ నేపథ్యంలో టపాసులు పేల్చే క్రమంలో 15 ఏళ్ల లోపు చిన్నారులకు కళ్లలో నిప్పురవ్వలు పడి గాయాలైతే ఉచితంగా కంటి చికిత్స అందించేందుకు ముందుకొచ్చి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సికింద్రాబాద్ వాసన్ కంటి ఆస్పత్రి వైద్యులు ఆశిష్ తెలిపారు. ఈనెల 15 నుండి 24 వరకు ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి చిన్నారులకు చికిత్స అందించనున్నట్లు తెలిపారు.

## ట్రాఫిక్ పోలీసుల అవగాహనా కార్యక్రమం


**సికింద్రాబాద్ :** పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం ను పురస్కరించుకొని ప్రత్యేక అవగహన కార్యక్రమం ను ట్రాఫిక్ పోలీసులు నిర్వహించారు.ట్రాఫిక్ నియమ నిబందనలు,వాటిని పాటించకపోతే విధించె చాలన్ల తో పాటు,ట్రాఫిక్ విభాగంలో ఉపయోగించే పరికరాల పై ప్రత్యేక అవగహన కార్యక్రమంను సికింద్రాబాద్ బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్ స్టూట్ లో నిర్వహించారు..వందలాది మందిగా విద్యార్థిని విద్యార్థులు ఈ అవగహన కార్యక్రమంలో పాల్గొనగా..ట్రాఫిక్ సిబ్బంది వారు వినియోగించే వాహనలు,ట్రాఫిక్ లెజర్ కెమెరాలు ,బాడి కెమెరాలతో పాటు చాలన్ జనరేట్ అయ్యే విధానం నుతెలియజేప్పారు.

# సంపాదకీయం

## ఏకపక్షంగా వ్యవహరిస్తున్న ఈసి


బీహార్‌లో భారత ఎన్నికల సంఘం(ఈ.సి.ఐ) ప్రారంభించిన ప్రత్యేక సమగ్ర పరిశీలన (సర్)ను సందర్భాన్ని బట్టి చూస్తే విపత్కర ప్రభావాలు చూపబోతుందని చెప్పడం దిగ్భ్రాంతి కలిగించవచ్చు.అయితే ఇప్పుడు ఆ ప్రభావాలేమిటో బహిర్గతమవుతున్న పరిస్థితి. జూన్25న ఈ ప్రక్రియను ప్రారంభించి కొద్దిరోజుల్లోనే దాని అసలు లక్ష్యం ఓటర్ల జాబితాల ప్రక్షాళనను మించి ఇంకా చాలా వుండబోతోందని స్పష్టమైంది. ఆ కసరత్తులో మూడు ప్రత్యేక లక్షణాలు కొట్టొచ్చినట్టు కనిపించాయి. మొదటిది ఈ ప్రక్రియలో అతను లేక ఆమె ఓటర్ల జాబితాలో తన పేరు వుంచాలంటే పౌరులు నిరూపణకు తమ ఆధారాలను తామే సమకూర్చుకునే బాధ్యత తీసుకోవాలి. గతంలోనైతే ఓటర్ల జాబితాల పున:పరిశీలన బాధ్యత ఇ.సి.ఐ నియమించిన ఎన్యూమరేటర్లు నిర్వహించేవారు. కానీ ప్రస్తుత సందర్భంలోనైతే ఇప్పుడున్న లేక కాబోతున్న ఓటర్లు ఒక ఫారం సమర్పించడమే గాక ఇ.సి.ఐ నిర్దేశించిన పదకొండు పత్రాల్లో ఏదో ఒకటి చూపిం చాల్సి వుంటుంది. అధికార పత్రాల అందుబాటు స్థాయి చాలా తక్కువలోనే వుండే నేపథ్యంలో ఈ ప్రక్రియ పున:పరిశీలనకు గాక తొలగింపునకూ, తీసివేతకూ ఉద్దేశించబడిందని తేలిపోయింది. రాజ్యాంగం, తర్వాత వరుసగా అనేక సుప్రీంకోర్టు తీర్పులు గుర్తించిన సార్వత్రిక ఓటు హక్కు అనే సూత్రానికి తిలోదకాలు ఇస్తున్నట్టు అర్థమైంది. రండవ ప్రశ్న ఈ.సి.ఐ ఓటరు పౌరసత్వాన్ని నిర్ధారించే హక్కు బలవంతాన లాక్కుంటున్నదా? రాజ్యాంగం 326వ అధికరణం ప్రకారం ఓటరు హక్కుకు సంబంధించి పౌరసత్వంపై యథాలాపంగా చేసిన ప్రస్తావన ఆధారంగా ఈ వాదన తీసుకురాబడింది. పౌరసత్వం వుండాలనే ముందస్తు షరతుకు మినహాయింపు లేదు గానీ దాన్ని నిర్ధారించే బాధ్యత మాత్రం ఈ.సి.ఐది కాదు. ఈ విషయంలో హోం మంత్రిత్వ శాఖకు బాధ్యత అప్పగించబడింది. ఏమైనా 'సర్' తతంగం ఈ అవసరాన్ని తేలిగ్గా ఏకపక్షంగా తోసిపారేసింది. ఇక చివరగా కాలవ్యవధి. పెద్ద సంఖ్యలో వలస కార్మికులు జీవనోపాధి కోసం రాష్ట్రం వదలివెళ్లే బీహార్ వంటి రాష్ట్రంలో ఇచ్చిన ఈ కాలవ్యవధి చాలా స్వల్పం. అనేక ప్రాంతాల్లో వరద పరిస్థితుల వంటివి వుండగా వర్షా కాలంలో ఈ కసరత్తుకు అతి స్వల్ప వ్యవధి మాత్రమే లభించింది. బూత్‌స్థాయి అధి కారులు (బి.ఎల్.ఓ)లకు శిక్షణ లేని పరిస్థి తులలో ఇంత నిశితమైన ప్రక్రియ పూర్తి కావడం నిజంగానే అసంభవం. కనుకనే ఈ విషయంలో వచ్చిన తుది ఫలితం ఏమాత్రం ఆశ్చర్యం కలిగిం చేదిగా లేదు. 81 లక్షల మందికి పైగా ఓటర్లు తుది జాబితాలో పేరు పొందలేకపోయారు. 1.38 కోట్ల మంది ఓటర్ల చిరు నామాలు అనుమానాస్పదంగా వున్నాయన్నారు. తొమ్మిది లక్షల మందికి పైగా మహిళా ఓటర్లు తమ ఓటుహక్కు కోల్పోయారు. 14 లక్షల మందికి పైగా ఓటర్లకు ఒకటికి మించిన ఎపిక్ కార్డులున్నట్టు తేలింది. 100 మందికి పైగా ఓటర్లు వున్న ఆవాసాలు 2258 వున్నాయి. కనుక ఇది పారదర్శకంగా జరిగిందనడానికి ఎలాంటి ఆధారం లేదు. ఫిర్యాదులు లేని స్వచ్ఛమైన జాబితా ఎంతమాత్రం కాదు ఇది, తుది ఓటర్ల జాబితాలు తీవ్ర సందేహాలకు నిలయంగా మారాయి. బీహార్ శాసనసభ ఎన్నికల్లో బీజేపీకి మేలు చేసేందుకే ఈ తతంగం ఉద్దేశించబడిందని మొదటి నుంచి స్పష్టమవుతూనే వుంది. ఎందు కంటే గతంలో ఈ ఎన్నికలు హోరాహోరీ పోటా పోటీగా జరిగాయి. ఈసిఐ తలపెట్టిన 'సర్'ను బలపర్చేందుకు రంగంలోకి దిగింది బీజేపీ మాత్రమే. సహజం గానే ప్రతిపక్షాలు, ఆందోళన చెందిన పౌరులు గట్టిగా ఎదిరించేందుకు ముందు కొచ్చారు. దీన్ని చక్క దిద్దేందుకు రాజ్యాంగం ఇచ్చిన ప్రతి వేదికనూ వాడుకోవడానికి ప్రయత్నించారు. రాజకీయ పార్టీలూ పౌర సంఘాలు దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్లు ఇప్పటికీ సుప్రీంకోర్టు విచారణ లోనే వున్నాయి. అత్యున్నత న్యాయస్థానం ఈ.సి.ఐ ఆధార్ కార్డు అనే 12వ పత్రాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని పరిమిత మధ్యంతర ఉత్తర్వు ఇచ్చినప్పటికీ విస్తారమైన సమస్యలు మిగిలే వున్నాయి. ఓటర్ల సంఖ్య భారీ ఎత్తున తగ్గిపోయింది. ఈ.సి.ఐ ప్రయత్నమంతా మోసపూరితంగా వుందనేది ఇప్పుడు కండ్లకు కట్టినట్టు కనిపిస్తుంది. 2025 బీహార్ ఎన్నికలలో 'సర్' ప్రక్రియ చేపట్టడం అంటే.. 2003లో జరిగిందే మరోసారి జరుగుతున్నది తప్ప ఎంతమాత్రం అసాధారణం కాదని, ఈ.సి.ఐ ముందు నుంచీ వాదిస్తూ వచ్చింది. అయితే అప్పటి మార్గదర్శకాలను వెల్లడించాలని కోరగా ఎన్నికల సంఘం అందించలేదు. ఇందుకు సంబంధించి నాటి అధికార పత్రాలు అందుబాటులో లేవన్నది అపరిపక్వతను బయట పెట్టుకోవడమే గాక వ్యవస్థా గతమైన అసమర్థతను కూడా వెల్లడించుకుంది. అయితే వారు పచ్చి అబద్ధాలకు పాల్పడ్డారనేది ఇప్పుడు తేటతెల్లమైపోయింది. ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక (ఎ.డి.ఆర్) సుప్రీం కోర్టుకు నాటి ఈ పత్రాలను సమర్పించడాన్ని బట్టి ఇది అబద్ధమని తేలింది. 2003 ఆదే శాలు వేల పేజీలున్నాయి. ఈ కసరత్తు చేపట్టే తరుణంలో మూడు కోణాలలోనూ ఈ.సి.ఐ ఎలాంటి మోసానికి పాల్పడిందో ఇప్పుడు సంపూర్ణంగా తెలిసిపోయింది. ఇంకా ఏమైనా గజిబిజి అంటూ వుండి వుంటే నరేంద్ర మోడీ దళపతి అయిన హోంమంత్రి అమిత్ షా దాన్నీ లేకుండా చేశారు. పౌరులు కాని వారిని గుర్తించి తొలగించి పంపించేయ డానికే 'సర్' ద్వారా ప్రయత్నం జరిగిం దని ఆయన చెప్పేశారు. ఈ వాదనను సమర్థిం చుకోవడం కోసం ఆయన దేశ ముస్లిం జనాభాలో సాపేక్షంగా వచ్చిన స్వల్ప పెరుగుదలను నొక్కి చెప్పారు. ఈ పెరుగుదలకు కారణం సంతానోత్పత్తి రేటు పెరగడం గాక పెద్ద ఎత్తున జరిగిన చొరబాట్లేనని ఆయన మరీమరీ చెప్పారు. దేశంలో ముస్లిం జనాభా 24.6 శాతం చొప్పున పెరిగితే హిందూ జనాభా 4.5 శాతం చొప్పున తగ్గిపోతూ వస్తోందని ఆయన లెక్కలు చెప్పారు. ఈ వాదన ఆధారం గానే ఆయన పార్టీ ప్రభుత్వం చొర బాటుదార్లను గుర్తిస్తానంటున్నది. ఓటర్ల జాబితా నుంచి వారి పేర్లు తొలగించడానికి చేయవలసింది మొత్తం చేస్తుంది. ఉత్తరోత్తరా వారిని స్వదేశాలకు పంపించేస్తుంది అన్నారు. 'సర్' నేపథ్యమేమిటో ఆయన స్పష్టంగానే ఏకరువు పెట్టారు. అయితే పహల్గాంలో ఉగ్రవాదులను పట్టుకోవడంలో విఫలమైనట్టే ఆయన మంత్రివర్గం చొరబాటుదారులను స్పష్టంగా ఎత్తిచూపడంలోనూ ఘోరంగా విఫలమైంది. ఆ విధంగా విఫలమైన కారణంగా ఆయన ఇప్పుడు ఇసిఐ భుజాల మీద తుపాకి పెట్టి కాల్చాలని ప్రయత్నిస్తున్నారు. భారీ సంఖ్యలో న్యాయమైన భారతీయ ఓటర్ల పేర్లు తొలగించబడినా సరే 'సర్'ను ఎవరూ ఏ మాత్రం వ్యతిరేకించరాదని ఆయన చాలా మొండిగా కరుగ్గా చెబుతున్నారు. భారత దేశంలో జనాభా తీరుతెన్నుల గురించి 'ప్యూ' అధ్యయన కేంద్రం వెలువరించిన నివేదిక మతాల వారీ జనాభా వివరాలను పొందుపర్చింది. భారత దేశంలో మొత్తంగా జననాల రేటు తగ్గడమే కాదు. 2015లో ఈ తగ్గుదల దాదాపు అభివృద్ధి చెందిన సంపన్న దేశాలతో సమానంగా వుంది. ఇక భారతీయ ముస్లింలలోనూ జననాల రేటు ఒక మహిళకు 4.4 వుంటే ఇప్పుడు 2.6కు తగ్గి పోయింది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే డేటా ఆధారంగా చెబుతున్న లెక్కలివి. మరి చొరబాటుదారులు భారత దేశాన్ని హస్తగతం చేసేసుకుంటున్నారన్న కల్పిత కథ కాస్త యినా నిజం కాదని అమిత్‌షాకు చెప్పే వారెవరు? ఆయన ఉద్దేశం కేవలం అనిశ్చితిని, అభద్రతనూ పరస్పర ద్వేషాన్ని సృష్టించడం మాత్రమే. తద్వారా ఎన్నికల తరుణంలో మతపరమైన విభజన సృష్టించాలి. అయితే చాలా ప్రముఖంగా చెప్పుకో వలసిందేమింటే చొరబాటు దారులను గుర్తించడం కోసం జరిపిన 'సర్' ప్రక్రియ చివరకు తేల్చింది సున్నా. గుచ్చిగుచ్చి అడిగిన తర్వాత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తాము గుర్తించి ఓటర్ల జాబితా నుంచి తొలగించిన విదేశీ జాతీయుల వివరాలేంటో చెప్పలేకపోయారు. కనుక పారదర్శకంగా, ప్రజాస్వామిక ప్రక్రి యగా జరగాల్సిన 'సర్' రాజ్యాంగ పాలనా వ్యవస్థల ను ధ్వంసం చేసే తప్పుడు తంతుగా దిగజార్చబడిందని ఇప్పుడు సూర్యోదయ కాంతి అంత స్పష్టంగా రుజువైపోయింది.

# టపాసుల పట్ల అవగాహన ఏదీ?



టపాసులకు ఆద్యులు చైనీయులు. క్రీ.పూ. 200 సం. లోనే వెదురు (బాంబూ) టపాకాయలు వాడినట్లు ఆధారాలు ఉన్నాయి. దాన్ని చైనా బాషలో బాజు అంటారు. పేలుతున్న వెదురు అని అర్థం. తుపాకి మందు కని పెట్టేంత వరకు వెదురు టపాసులనే చైనా వారు వాడేవారు. క్రీ.శ. 600ల ప్రాంతంలో చైనా వారు తుపాకి మందుని కనిపెట్టారు. గన్ పౌడర్ లేక బ్లాక్ పౌడర్ రసాయన ప్రేలుడు పదార్థం. ఇది గంధకం, చార్కోల్, పోటాషియం నైట్రేట్ ల మిశ్రమం. దీన్ని సాల్ట్ పౌడర్ అంటారు. ఇది మండినప్పుడు 427 నుంచి 464డిగ్రీల ఉష్ణం వెలువడుతుంది. దీని తరువాత చేసేవారు అందుకే టపాసులకు బాజు పేరు స్థిరపడి పాయింది. క్రీ.శ. 900వ సం.లో చైనా నుండి టపాసులు ఇంగ్లాండు అరబ్బు దేశాలు, భారత దేశానికి చేరుకున్నాయి. మనదేశంలో టపాకాయల పరిశ్రమ తమిళనాడులోని శివకాశిలో విస్తరించివుంది. దేశంలోని టపాకాయల ఉత్పత్తిలో 70% శివకాశిలోని 1000కి పైగా పరిశ్రమలలో తయారవు తున్నది. పరిశ్రమలలో పనిచేసే వారు ముఖ్యంగా పసిపిల్లలు. వారిలో 4 నుంచి 16 సం.లోపు వారు 30% మంది వున్నారు. అందులో 90% మంది ఆడ పిల్లలు, పేద పిల్లలు, వెనుకబడిన తరగతివారు. చేతులకు ఎలాంటి రక్షణ కవచాలు (గ్లౌజులు) లేకుండా ప్రమాదకర రసాయన పదార్థాలలో టపాసులు తయారు చేస్తున్నారు పిల్లలు. రసాయనాల వల్ల శ్వాసకోశ సంబంధ వ్యాధులు, చర్మ వ్యాధులతో బాధ పడుతున్నారు. ప్రభుత్వ చట్టాలు ఎన్ని వున్నా పిల్లలు చేసే ఈ చాకిరీని అరికట్టలేక పోతున్నారు. 1991లో శివకాశిలో ఓ ఫ్యాకల్టీలో జరిగిన ప్రేలుడు వల్ల 39 మంది చనిపోయారు. 65 మంది గాయపడ్డారు. 2009, జూలైలో జరిగిన ప్రమాదంలో 40 మంది చనిపోయారు. ఆగస్టు 2011లో ఫ్యాక్టరీ ప్రమాదంలో 7 మంది చనిపోగా ఐదుగురు గాయపడ్డారు. సెప్టెంబర్ 2012 ప్రమాదంలో 40 మంది చనిపోగా 38 మంది గాయ పడ్డారు. ఇవి అధికారిక లెక్కలు కాగా, నిజానికి ఎక్కువగానే ప్రమాదాలు జరిగి వుంటాయి. టపాకాయలు కాల్చడం వల్ల పర్యావరణం దెబ్బతింటుంది. గాలి కాలుష్యం, శబ్ద కాలుష్యం, రసాయన కాలుష్యం చాలా ఎక్కువగా వుంది. టపాసులు కాల్చినప్పుడు శబ్దం 140 డెసిబెల్స్ దాటుతోంది. ఆరోగ్య పరంగా శబ్దాలు 125 డెసిబెల్స్ దాట కూడదు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం టపాకాయల శబ్ద తీవ్రత 125 డెసిబెల్స్ దాట కూడదు. కానీ టపాకాయల తయారీ కంపెనీలు నియమాన్ని పాటించడం లేదు. ఈ శబ్దాల వల్ల తాత్కాలిక చెవుడు, శాశ్వత చెవుడు ఏర్పడు తున్నది. అధిక శబ్దం వల్ల వినికిడి సమస్యలు, రక్తపోటు, గుండెపోటు, నిద్రలేమి లాంటి సమస్యలు వస్తున్నాయి. ఎన్నో రకాల ప్రమాదాలు పొంచి వున్నాయి. టపాకాయలు కాల్చడంలో అగ్ని ప్రమాదాలు కోకొల్లలు. చేతిలో చిచ్చుబుడ్డి పేలడం, ఒళ్ళుకాలడం, బట్టలు కాలి పోవడం జరుగుతూనే వుంటాయి. చాలా మంది ఆ వెలుగు చూడలేక కళ్ళు పోగొట్టుకున్న సందర్భాలు అనేకం. దీపావళి సందర్భంగా టపాకాయలు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చు. టపాకాయలు కాల్చేటప్పుడు ఏమాత్రం నిర్లక్ష్యం చేస్తే పెద్ద ప్రమాదాలు సంభవిస్తాయి. బాణ సంచాలను ఇంటిలో కాల్చ కూడదు. ఇంటికి దూరంగా బహిరంగ ప్రదేశాలలో కాల్చడం వల్ల ప్రమాదాలు జరగకుండా ఉంటాయి. టపాకాయలు కొన్నిసార్లు అవి పేలకుండా ఆగిపోతాయి. వాటిని వెంటనే వెళ్లి పట్టుకోవడం లాంటివి చేయకూడదు. ముందుగా వాటిపై నీటిని పోయడం వల్ల వాటి నుంచి ఎలాంటి ప్రమాదం జరిగే అవకాశం ఉండదు. టపాకాయలు కాల్చేటప్పుడు ముఖ్యంగా ఆల్కహాల్ శానిటైజర్ లను వాడి టపాకాయలను వెలిగించ కూడదు. శానిటైజర్ లకు తొందరగా మండే స్వభావం ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున దీపావళి రోజు శానిటైజర్ లను వాడక పోవడం మంచిది. టపాకాయలపై ఇచ్చిన సలహాలు సూచనలను ఖచ్చితంగా చదివి పాటించాలి. మంటలు అంటుకునే ప్రదేశాలు... కరెంటు తీగలు, ఎండు గడ్డి, పూరి గుడిసెలు ఉన్న ప్రదేశాలలో బాణా సంచాలు కాల్చ కూడదు. టపాకాయలను కాల్చి వాటిని అలాగే రోడ్డు మీద పడేయడం వల్ల ఆ దారి వెంట వెళ్లే వారికి వాటి నుంచి ప్రమాదం కలగవచ్చు. ఒక బకెట్లో ఇసుక పెట్టుకొని అందులో కాల్చిన కాకర పువ్వులను, టపాకాయలను వేయడం మంచిది. బాణా సంచాలను కాల్చేటప్పుడు ముందస్తు జాగ్రత్తగా ఒక బకెట్ నిండా నీటిని పక్కన ఉంచుకోవాలి. చిన్నపిల్లలకు పెద్దవారే దగ్గరే ఉండి జాగ్రత్తగా టపాకాయలను కాల్పించాలి. వీలైనంత వరకు అందరూ కూడా కాటన్ దుస్తులను ధరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. బాణసంచా కాల్చిన తర్వాత పిల్లలు టపాకాయలను కాల్చిన చేతులతోనే ముక్కు, చెవులు, కళ్లను రుద్దుకుంటారు. చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. గొంతులో నీళ్లు పోసుకుని గార్గిలింగ్ చేయాలి. గాయం అయితే దాని మీద పదిహేను నిమిషాల పాటు చన్నీరు, వేడి నీరు పోయరాదు. తర్వాత ధారగా పోయాలి లేదా నీటి కుళాయి కింద పెట్టాలి. గాయమైన అరగంట లోపల ఈ చికిత్స జరగాలి. ఇలా చేయడం వల్ల వేడి తగ్గిపోతుంది. కంటికి చువ్వలాంటిది తగిలి గాయం అయినప్పుడు వెంటనే చేత్తో కానీ కంటిని రుద్దుతారు. చాలా ప్రమాదం. గాయం తీవ్రత పెరగడానికి, గాయం విస్తరించడానికి కారణం అవుతుంది. కంటికి వస్త్రంతో గట్టిగా కట్టు కట్టకూడదు. ఇలా చేస్తే కంట్లో గుచ్చుకున్న నలుసు మరింత లోపలికి వెళ్లే ప్రమాదం ఉంటుంది. కాబట్టి గాయమైన కంటిని కప్పు లేదా షీల్డుతో కప్పి డాక్టర్ దగ్గరకు తీసుకు వెళ్ళాలి. రసాయనాలు కంట్లో పడితే కంటిని పరిశుభ్రమైన నీటితో కడగాలి. కంటిని రుద్దకుండా దోసిలితో నీటిని తీసుకుని కంటికి తగిలేటట్లు చేస్తూ శుభ్రం చేయాలి. టపాసుల వినియోగాన్ని తగ్గించాలి. అధిక శబ్దాలు వెలువరించే టపాసులు కాల్చకూడదు. టపాసులు పర్యావరణానికి ప్రమాద కారకాలు. టపాసుల కోసం డబ్బు వృథా చేయవద్దు. వెలుగులు నింపే దీపాలతో దీపావళి చేసుకుందాం. పర్యావరణ పరిరక్షణ దీపావళిని జరుపుకుందాం.

# పాలస్తీనా నెల్సన్ మండేలా బర్ఘూటీ



గత రెండేళ్లుగా ఇజ్రాయెల్ వరుస దాడులతో రక్తసిక్తమౌతున్న పాలస్తీనాలో ఇక మిగిలేది మరుభూమే అనుకుంటున్న తరుణంలో కాల్పుల విరమణ ప్రపంచానికి కొంత ఊరట నిచ్చింది. ఇదేమి ద్వైపాక్షిక ఒప్పందం కాదు, పాలస్తీనా పెడ రెక్కలు విరిచి పట్టుకొని ఒప్పుకోక తప్పదని వేలిముద్రలు తీసుకున్నదే. ట్రంప్ శాంతి సూత్రాల్లో ఉన్నదంతా ఇజ్రాయెల్ పక్షపాతమే. ఈ మాత్రానికే పాలస్తీనాలోని అరబ్బులు హర్షాతిరేకాలు ప్రదర్శిస్తున్నారంటే వారు అనుభవించిన దుర్భర పీడనను ఊహించవచ్చు.ఇరువైపులా బందీల, ఖైదీల అప్పగింతలో భాగంగా ఇజ్రాయెల్ జైళ్లలో మగ్గుతున్న పాలస్తీనా పౌరుల్లో సుమారు 2 వేల మంది ఖైదీలు ఇళ్లకు చేరుకుంటున్నారు. వారిలో మార్వాన్ బర్ఘూటీ ఉంటారని పాలస్తీనీయులు ఆశగా ఎదురు చూశారు. అయితే వారి ఆశ అడియాసే అయింది. తమ వారి విడుదల కోరుతూ హమాస్ ఇచ్చిన రాజకీయ, యుద్ధ ఖైదీల జాబితాలో బర్ఘూటీ పేరు మొద టిది. అయితే ఆయన్ని జైలు నుంచి బయటకు పంపడానికి నెతన్యాహూ ప్రభుత్వం ఒప్పుకోలేదు. ఆయన మా కోర్టులో అయిదు మరణశిక్షలు పడిన నేరస్తుడు, వదిలే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ చెప్పింది. పాలస్తీనా పౌరులు మాత్రం ఆయన్ని తమ దేశపు నెల్సన్ మండేలా అని చెప్పుకుంటారు. పాలస్తీనా ప్రజలు మార్వాన్ బర్ఘూటీని కాబోయే దేశాధ్యక్షుడిగా గుర్తిస్తున్నారు. 1996లో జరిగిన ఎన్నికల్లో పాలస్తీనా నేషనల్ అథారిటీ నుండి రమల్లా జిల్లాకు లెజిస్లేచర్ కౌన్సిల్‌గా ఆయన ఎన్నుకోబడ్డారు. యుద్ధాల కారణంగా అక్కడ ఎన్నికలు వరుసగా వాయిదా పడుతున్నాయి. పాలస్తీనా అధ్యక్షుడిగా కొనసాగుతున్న మహ్మద్ అబ్బాస్ వయోధికుడు. ఆయన వారసుడు ఎవరు అని వివిధ సంస్థలు జరిపిన ఒపీనియన్ పోల్స్‌లో బర్ఘూటీ పేరు అగ్రస్థానంలో ఉంటోంది. అలాంటి వ్యక్తిని 2002లో ఇజ్రాయెల్ అరెస్టు చేసి జైల్లో వేసింది. అయిదుగురు ఇజ్రాయిలీలు చనిపోయిన దాడికి బర్ఘూటీ బాధ్యుడని ఆయనపై 26 నేరారోపణలు చేసింది. ఆ నేరాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన వాదించినా ఇజ్రాయెల్ కోర్టు వినకుండా 2004లో ఆయనకు అయిదు జీవిత ఖైదీలతో పాటు 40 ఏళ్ల జైలు శిక్ష విధించింది. ఆయనపై సరియైన విచారణ జరగలేదని, సాక్ష్యాలు కూడా సరిపోవని అంతర్జాతీయ పార్లమెంటరీ ప్రజాస్వామ్య పరిరక్షణ సంస్థ అయిన ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ తమ నివేదికలో తెలిపింది. ఇజ్రాయెల్ కోర్టులు దానిని పట్టించుకోలేదు. ఆనాటి నుండి బర్ఘూటీ జైల్లో ఉంటూ కఠిన కారాగార శిక్ష అనుభవిస్తున్నారు.

తమ దేశ సమస్యల పరిష్కారానికి బర్ఘూటీ పాత్ర అవసరమని హమాస్ కూడా భావిస్తుంది. ఆయన రూపొందించిన రెండు రాజ్యాల మధ్య రాజకీయ ఒప్పంద పత్రాన్ని హమాస్ మద్దతు పలికింది. అందుకే ఆయన విడుదల కావాలని ప్రతిసారి ప్రయత్నిస్తోంది. 2011లో ఇజ్రాయెల్ సైనిక అధికారి గిలాద్ షాలిత్ విడుదల సందర్భంగా బర్ఘూటీని అప్పగించమని హమాస్ కోరింది. అప్పుడు కూడా ఇజ్రాయెల్ ప్రభుత్వం ఒప్పుకోలేదు. బర్ఘూటీ బయటికి వస్తే పాలస్తీనాలో ప్రజల ఐక్యత పెరిగి తమ ఆధిక్యత కోల్పోతామని ఇజ్రాయెల్ భయపడుతోంది. ఆయనను విడుదల చేసి పాలస్తీనాకు పంపకుండా ప్రవాసానికి వెళ్లేలా అనుమతి ఇచ్చినా చాలని వివిధ సంస్థలు కోరుతున్నాయి. హమాస్ కూడా అందుకు సిద్ధమే. ఆయన స్వదేశంలో కాకుండా ఏదో దేశంలో శరణార్థిగా జీవితం గడిపేందుకు కూడా ఇజ్రాయెల్ ఒప్పుకోవడం లేదు. ఆయన ఎక్కడున్నా ప్రజలను ప్రభావితం చేయగలడని అది నమ్ముతోంది. ఇజ్రాయెల్ ప్రభుత్వం ఆయన్ని జైలులోనే చంపేయాలని మానసికంగా, శారీరకంగా ఎన్నో హింసలకు గురిచేస్తున్నారు. తీవ్రంగా కొట్టి నగ్నంగా ఇతర ఖైదీల ముందు ఈడ్చుకుపోతున్న దృశ్యాలు చూసిన వారు ఉన్నారు. మొలలు దించిన కుర్చీపై గంటల తరబడి కూర్చోబెట్టారు. గవర్నర్ ముందు మోకాళ్లపై కూర్చోనందుకు భుజంపై ఒత్తిడి చేయడంతో ఎముక పక్కకు జరిగింది. చీకటి గదిలో ఉంచి భారీ శబ్దాల చప్పుడును వినిపిస్తున్నారు. 2017లో జైల్లో సౌకర్యాల పెంపు కోసం, ఖైదీల బాగోగుల కోసం 40 రోజుల పాటు నిరాహార దీక్షలు నిర్వహించారు. అక్టోబర్ 2023 నుండి కుటుంబ సభ్యులు ఆయన్ని కలిసేందుకు అనుమతిని ఇవ్వడం లేదు. 1960లో పుట్టిన మార్వాన్ బర్ఘూటీ 15వ ఏటనే పాలస్తీనా జాతి విముక్తి ఉద్యమంలో చేరారు. 18 ఏళ్ల వయసులోనే అరెస్టు అయి జైలు పాలయ్యారు. ఆ రోజుల్లో ఇంటరాగేషన్‌లో మర్మాంగాలపై దెబ్బలకు స్పృహ కోల్పోయే వాడినని రాసుకున్నారు. విద్యార్థిగా 1983లో యూనివర్సిటీలో చేరారు. అరెస్ట్, జైలు, ప్రవాస జీవితం వల్ల 1994లో డిగ్రీ పూర్తయింది. 1998లో పీజీ చదివారు. జైల్లో ఉంటూ ఆయన '1000 డేస్ ఇన్ సాలిటరీ జైల్' అనే పుస్తకం రాశారు. 2017 నుండి ఆయన ఐదేళ్ల జైలు జీవి తంపై 2022లో 'టుమారోస్ ఫ్రీడమ్' అనే డాక్యుమెంటరీ వచ్చింది. అదే సంవత్సరం బర్ఘూటీ పేరు నోబెల్ శాంతి బహుమతికి సూచించబడింది. జాతి యావత్తు తలుచుకుం టున్న మనిషిని జైల్లోనే తుదముట్టించాలని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ కోరుకుంటున్నాడు. పాలస్తీనా శిథిల గోడలపై బేడీలతో ఉన్న మార్వాన్ బర్ఘూటీ చిత్రంతో పాటు ఆయన విడుదలను కోరుతూ జనం రాసిన నినాదాలు ఇంకా ఉన్నట్లే వారి గుండెల్లోనూ అదే కాంక్ష చెక్కు చెదర లేదు. ప్రజల శాంతిదూతను జైల్లో ఉంచి ట్రంప్, నెతన్యాహూ తెచ్చిన ఒప్పందాలు కొంగ జపాన్ని తలపిస్తున్నాయి.

# చైతన్య భారతీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరివృత క్లబ్ "చైతన్య పరివృత" ఆధ్వర్యంలో

**అక్టోబర్ 15 నుండి 17, 2025 వరకు క్యాంపస్‌లో "దీయాసేల్" ప్రత్యేక ఉత్సవ కార్యక్రమం**

హైదరాబాద్, (శుభోదయం న్యూస్):




దీపావళి సందర్భంగా చైతన్య భారతీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరివృత క్లబ్ "చైతన్య పరివృత" ఆధ్వర్యంలో అక్టోబర్ 15 నుండి 17, 2025 వరకు క్యాంపస్‌లో "దీయా సేల్" అనే ప్రత్యేక ఉత్సవ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం పర్యావరణహిత మరియు కాలుష్యరహిత దీపావళిని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో "సే నో టూ క్రాకెర్స్" అనే నినాదంతో ప్రజల్లో అవగాహన కల్పించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. విద్యార్థులు మరియు సిబ్బంది పటాకులు కాల్చకుండా పర్యావరణహిత మట్టి దీపాలు వెలిగిస్తూ పండుగను సుస్థిరంగా మరియు బాధ్యతాయుతంగా జరుపుకోవాలని ప్రోత్సహించబడింది. కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. సి. వి. నరసింహులు గారు దీపాల వెలిగింపు యొక్క లోతైన ఆధ్యాత్మికతను వివరించారు. ఆయన మాట్లాడుతూ దీపం వెలిగించడం అనేది చీకటిపై వెలుగుకు, అజ్ఞానంపై జ్ఞానానికి, చెడుపై మంచికి గెలుపునకు సంకేతమని అన్నారు. దీపాలు మన భారతీయ సంస్కృతిలో శతాబ్దాలుగా శుభం, పవిత్రత, సానుకూలతకు ప్రతీకలుగా నిలిచాయని, అవి దుర్భావనలను తొలగించి శుభాన్ని ఆహ్వానిస్తాయని పేర్కొన్నారు.చైతన్య పరివృత క్లబ్ కన్వీనర్ ఈ. మహేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంప్రదాయ శైలిలో అద్భుతంగా అలంకరించిన మట్టి దీపాలను ప్రదర్శించారని తెలిపారు. ఆయన వివరించినదేమిటంటే, దీపాలు వెలిగించడం ధ్యానాత్మక ఆచారాలను ప్రోత్సహించి, వేగవంతమైన ఆధునిక జీవితంలో మనసుకు ప్రశాంతతను, ఆత్మీయతను కలిగిస్తుందని అన్నారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన చేతిపని దీపాలు మరియు అలంకార వస్తువులు క్యాంపస్‌లో ప్రదర్శించబడటమే కాకుండా విక్రయించబడ్డాయి. ఈ అమ్మకాల ద్వారా వచ్చిన మొత్తాన్ని సామాజిక సేవ మరియు దాతృత్వ కార్యక్రమాలకు విరాళంగా అందజేయడం జరిగింది. ఇది క్లబ్ యొక్క సామాజిక బాధ్యత, సృజనాత్మకత మరియు పర్యావరణ పరిరక్షణ పట్ల ఉన్న నిబద్ధతను ప్రతిబింబించింది."దీయాసేల్ 2025" ద్వారా చైతన్య పరివృత క్లబ్ దీపావళి యొక్క నిజమైన ఆత్మను సంబరంగా జరుపుకోవడమే కాకుండా, సుస్థిరత, కరుణ, మరియు సంస్కృతిని ఆచరించాలనే స్ఫూర్తిని సిబిఐటి కుటుంబంలో నింపింది.

# బీసీ రిజర్వేషన్లు మా హక్కు...

**గల్లి గల్లిలో లొల్లి పెట్టి**
**కుట్రలను చేధించి రిజర్వేషన్లు సాధించుకుంటాం..**

మెదక్ జిల్లా, (శుభోదయం న్యూస్):




మేమంతో మాకంత అంటూ గత ఎన్నికల ముందే గొంతెత్తినం.. కాంగ్రెస్ బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తుంటే ఓర్వలేని బీఆర్ఎస్, బీజేపీ.. తమ పార్టీలు గల్లంత్తుయతాయనే అడ్డంకులు... ఆ రెండు పార్టీల నాటకాలను ప్రజలు గమనిస్తున్నారు... మా హక్కులు సాధించే వరకు పోరాటాన్ని విశ్రమించం.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీ వర్గాల సంపూర్ణ మద్దతు... ఇస్నాపూర్ లో రాస్తారోకో... బీసీ మహనీయుల, బీసీ నినాదాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున్న పాల్గొన్న కాంగ్రెస్, బీసీ శ్రేణులు.. స్వచ్ఛందంగా మూతపడ్డ వ్యాపార సముదాయాలు.. జనాభా ప్రాతిపదికన రాజకీయ అవకాశాలు తీసుకునే హక్కు మాకుంది అని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన బీసీ రిజర్వేషన్లను సాధించుకుంటామని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బీసీ బంద్ లో భాగంగా పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ కార్యక్రమంలో ఆయన బీసీ మహనీయుల, బీసీ నినాదాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. బీసీ వర్గాలతో కలిసి ఇస్నాపూర్ చౌరస్తాలో జాతీయ రహదారి పై రాస్తారోకో నిర్వహించారు. ఈ బంద్ కు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతూ తమ వ్యాపార సముదాయాలను మూసివేశారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకుంటే ఓర్వలేని కొన్ని పార్టీలు ఆ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. కామారెడ్డి లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీ కి కట్టుబడి రేవంత్ సర్కార్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చట్టసభలో బిల్లులు ఆమోదించగా, బీఆర్ఎస్, బీజేపీలు దీనిని ఓర్వలేక అడ్డంకులు సృష్టిస్తున్నాయని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లు అమలైతే తమ పార్టీల స్థానాలు తెలంగాణ లో గల్లంతవుతాయనే భయం రెండు పార్టీలకు పట్టుకుందని విమర్శించారు.నిజంగా బిజెపి పార్టీ కి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రపతి, గవర్నర్ల దగ్గర బీసీ బిల్లు ఆమోదింపచేసి పార్లమెంట్ లో 9వ షెడ్యూల్ లో పెట్టి మాట్లాడాలని సవాల్ విసిరారు. రెండు పార్టీల కపట నాటకాలను బీసీ బిడ్డలు గమనిస్తున్నారని తెలిపారు. తెలంగాణ బీసీలమంతా గల్లీ గల్లీలో లొల్లి పెట్టి కుట్రలను చేధించి మా రిజర్వేషన్లను సాధించుకుంటామన్నారు. ఆ రెండు పార్టీల కుట్రలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని పేర్కొన్నారు. గత ఎన్నికల ముందు 'మేమంతో మాకంత' అని గళమెత్తి పోరాటం షురూ చేశానని గుర్తు చేశారు.బీసీల ఐక్యత, సామాజిక న్యాయం కోసం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నింపుకుని బీసీ పోరాటాన్ని ఉధృతం చేసి మా న్యాయమైన హక్కులను సాధించుకుంటామని స్పష్టం చేశారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ రాజకీయంగా న్యాయం చేసేందుకు ప్రయత్నించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీ సమాజమంతా అండగా నిలుస్తుందన్నారు.

మన న్యాయబద్ధమైన రిజర్వేషన్ల హక్కులను సాధించుకునే వరకు ఈ పోరాటం కొనసాగిద్దామని ఆయన బీసీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కోల్కురి నరసింహారెడ్డి, ఎంపీటీసీ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు కుమార్ గౌడ్, పటాన్చెరు బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గడ్డం శ్రీశైలం, టీపీసీసీ ప్రోటోకాల్ మెంబెర్ ఆదిత్య రెడ్డి, టీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్, మాజీ మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు సుంకరి రవీందర్, ముత్తంగి అశోక్, ఎంఆర్పీఎస్ నాయకులు గడ్డ యాదయ్య, లింగం, మైలారం పాండు, శ్రీనివాస్, రజక నాయకులు వెంకటేష్, సంజీవ, మైనారిటీ నాయకుడు ఖదీర్, ఎట్టయ్య, మన్నె రాజు, బీసీ సంఘాల నాయకులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు, టీఎంపీఎస్ నాయకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, ప్రజలు తదితరులు పెద్దఎత్తున్న పాల్గొన్నారు..

# అఖిల పక్ష పార్టీల మద్దతుతో బిసి బంద్ విజయవంతం

**బీసీ బంద్ లో పాల్గొన్న వివిధ ప్రజా సంఘాల పార్టీ నాయకులు**

కొనిజర్ల, రిపోర్టర్ నవీన్(శుభోదయం న్యూస్):




బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొనిజేర్ల మండల కేంద్రంలో బంద్ విజయవంతంగా ముగిసింది,ఈ సందర్భంగా కాంగ్రెస్,సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, టిడిపి ల ఆధ్వర్యంలో కొనిజెర్ల సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు అఖిల పక్ష పార్టీల నాయకులు వడ్డే నారాయణరావు, కోసూరి శ్రీనివాసరావు, ఎర్ర బాబు, గోసు మధు, తాళ్లపల్లి కృష్ణ ,తాత సుధాకర్, పాశం అప్పారావులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బీసీలకు న్యాయం చేయాలని 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మోకాలు అడ్డుపెట్టి బీసీలకు అన్యాయం చేసిందన్నారు తక్షణమే పార్లమెంట్లో బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకై జీవో నెంబర్ 9ని సవరించి దేశవ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు బిజెపి మోసపూరిత వాగ్దానాలతో దేశంలో అధికారంలోకి వచ్చిందని రాష్ట్రంలో కూడా కల్లబొల్లి కబుర్లు చెబుతూ బిజెపి నాయకులు ఇక్కడో మాట ఢిల్లీలో ఓ మాట చెబుతున్నారన్నారు బీసీ బిల్లు అమలు చేయకపోతే ప్రజల వారీగా దేశవ్యాప్తంగా పోరాటం నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు రాయల పుల్లయ్య బిసి సెల్ అధ్యక్షులు అవుల రామకృష్ణ ఉపాధ్యక్షులు సురేందర్ బోయినపల్లి శ్రీనివాసరావు కంపసాటి వెంకన్న పరికపల్లి శ్రీను చింతనిప్పు నరసింహారావు కోనకంచి మోషే షేక్ మస్తాన్ చల్లగుండ్ల సురేష్ మూడు సురేష్ మిట్టపల్లి స్వర్ణ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## విజయవంతంగా అశ్వాపురంలో బంద్

పినపాక, నియోజకవర్గం రిపోర్టర్ - ఎం కృష్ణంరాజు (శుభోదయం న్యూస్):




అశ్వాపురంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సూచనల మేరకు అశ్వాపురం మెయిన్ రోడ్డు పై బంద్ నిర్వహించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించకుండా జీరో నంబర్ నైన్ తీసుకొచ్చిందని బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేసిందని బీసీలకు న్యాయం జరిగే వరకూ బి ఆర్ ఎస్ పార్టీ పోరాటాలు చేస్తుందని వారు అన్నారు. రాష్ట్ర బందులో భాగంగా బీసీలకు మద్దతుగా బిజెపి పార్టీ జిల్లా నాయకులు తాటిపాముల ఐలయ్య మాట్లాడుతూ, చట్టబద్ధత చట్టబద్ధతలేని జీవోని నైన్ ని తీసుకొచ్చి బీసీలకు అన్యాయం చేసి కేంద్ర బిజెపి పార్టీని విమర్శించడం కరెక్ట్ కాదని గతంలో బిజెపి పార్టీ బీసీలకు ఎన్నో ఉన్నతమైన పదవులు ఇచ్చిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు భాగవతపు సతీష్, బి. ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ మాజీ ఎంపీటీసీ కంచుకట్ల వీరభద్రం పాటి మన్మథ రెడ్డి డాక్టర్ బాబు తాటిపాముల రమేష్ రామగిరి భాస్కర్ బిజెపి పార్టీ ఓ బి సి మోర్చా తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం నాయకులకు ధన్యవాదాలు

మెదక్ జిల్లా, (శుభోదయం న్యూస్):



ఈరోజు తెలంగాణ బీసీ బందులో భాగంగా మెదక్ జిల్లాలో అన్ని ప్రాంతాల్లో మెదక్ పట్టణ కేంద్రం రామాయంపేట నిజాంపేటలో చిన్న శంకరంపేట తూప్రాన్లలో బీసీ శ్రేణులు ఉదయం నాలుగు గంటల నుండి బందును పర్యవేక్షించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులకు ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు.అందుకు పూర్తిగా సహకరించిన వర్తక వాణిజ్య సంఘం విద్యాసంస్థల అధినేతలకు. బీసీ సంక్షేమ సంఘం తరఫున ప్రత్యేక ప్రత్యేక ధన్యవాదాలు - బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా.

## బీసీ రిజర్వేషన్ల కోసం గుమ్మడిదలలో బంద్ విజయవంతం

ఉమ్మడిదల(శుభోదయం న్యూస్):



బీసీ సంఘాల పిలుపు మేరకు బీసీ బంద్‌కు గుమ్మడిదల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ వర్గాలను మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో 42% రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత తానే కోర్టులో కేసులు వేయించి స్టే తెచ్చుకున్న తీరు ప్రజలను మోసం చేసే దానికి నిదర్శనమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తీరుపై బీసీ సంఘాలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బంద్‌లో భాగంగా గుమ్మడిదల మండలంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి, బొంతపల్లి కమాన్ వద్ద రాస్తారోకో చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్,వెంకటేష్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, శ్రీనివాస్,సంజీవరెడ్డి, కౌశిక్ గౌడ్, తుపాకుల రాజు, దర్గా శ్రీనివాస్, మంగయ్య, కుమ్మరి ఆంజనేయులు, శేఖర్ గౌడ్, లక్ష్మణ్, ఆంజనేయులు, గణేష్ అప్ప, వినోద్, రమేష్, గోపాల్, సత్యనారాయణ, బాల్ రెడ్డి, నర్సింలు, చక్రపాణి, భార్గవ్ చారి, పద్మా రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మంబాపూర్ గ్రామ మహిళా సంఘం తరఫున చిమ్ముల గోవర్ధన్ రెడ్డికి సన్మానం

గుమ్మడిదల(శుభోదయం న్యూస్):



సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని మంబాపూర్ గ్రామ అంబేద్కర్ మహిళా సంఘం సభ్యులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం సభ్యులు మాట్లాడుతూ గోవర్ధన్ రెడ్డి మా గ్రామ ప్రజల అభ్యున్నతికి, సామాజిక కార్యక్రమాల పురోగతికి ఎల్లప్పుడూ ముందుండి సేవలు అందిస్తున్నారని, విద్య, ఆరోగ్యం, సేవా కార్యక్రమాల్లో గ్రామానికి ఎన్నో విధాలుగా సహకారం అందిస్తున్నందుకు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ బంద్ విజయవంతం





తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్):

42 శాతం రిజర్వేషన్లు రక్షించుకోవడమే ధ్యేయంగా బీసీ జేఏసీ పిలుపు నేపథ్యంలో బంద్ కార్యక్రమం జిల్లా కేంద్రంలో విజయవంతంగా పూర్తి అయింది. ఉదయం 4 గంటలకే బీసీ సంఘం నాయకులు,అఖిల పక్ష పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బస్సులు బయటికి వెళ్లకుండ అడ్డుగా కూర్చోవడం జరిగింది.బస్ డిపో నుండి ఒక్క బస్ కూడా బయటికి వెళ్లకుండా చేయడం జరిగింది. జిల్లా కేంద్రం మొత్తం విద్యా సంస్థలు వ్యాపార వాణిజ్య రవాణా పెట్రోల్ బంక్ లు,సినిమా హాళ్లు,హొటళ్లు పూర్తిగా బంద్ పాటించాయని పేర్కొన్నారు. అనంతరం 100 మందితో బైక్ ర్యాలీ గా వెళ్లి పట్టణం మొత్తం తిరుగుతూ గవర్నమెంట్ విద్యాసంస్థలు బంద్ చేయించడం జరిగింది.బైక్ ర్యాలీ దేవునిపల్లి,నిజాంసాగర్ చౌరస్తా రైల్వేస్టేషన్ ధర్మశాల ఇందిరానగర్ గంజ్ జీపీఎన్ తిలక్ రోడ్డుమీదుగా నిజాంసాగర్ చౌరస్తా,బస్టాప్ వరకు చేరుకోవడం జరిగింది. బస్టాప్ నుండి ర్యాలీ గా నడుచుకుంటూ వెళ్లి నిజాంసాగర్ చౌరస్తా వద్ద గంట పాటు మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. 60 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం చేస్తే 6 శాతం ఉన్న అగ్రవర్ణాలు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పొంది కూడా ఓర్వలేక బీసీ రిజర్వేషన్లు అడ్డుతగులుతూ పిటిషన్ వేశారని,రెడ్డి జాగృతి పేరుతో బీసీ లకు నోటికాడి ముద్ద లాక్కున్న అహంకారపూరితమైన అగ్రవర్ణాల నాయకుల భరతం పడతామని,రాబోవు రోజుల్లో రాజకీయంగా భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. బీసీ రాజ్యాధికారమే ధ్యేయంగా భవిష్యత్తు కార్యాచరణ చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని,బీసీలకు 42 శాతం విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో రిజర్వేషన్లే ధ్యేయంగా పోరాటాలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ,అఖిలపక్ష రాజకీయ పార్టీ,బహుజన,ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. నీల నాగరాజు,కుంబాల లక్ష్మణ్ యాదవ్,సాప శివరాములు,పండ్ల రాజు,కుంబాల రవి ప్రభాకర్ రెడ్డి,కైలాస్ శ్రీనివాస్,మామిండ్ల అంజయ్య వేణుగోపాల్ గౌడ్ ప్రభాకర్ యాదవ్,గైని శ్రీనివాస్ గౌడ్ లక్ష్మీనారాయణ కన్నయ్య చింతల శంకర్ గణేష్ నాయక్ చాట్ల రాజేశ్వర్ కన్నయ్య మార్కంటి భూమన్న కొత్తపల్లిమల్లన్న సిద్ధిరాములు చంద్రశేఖర్ నాగరాజ్ గౌడ్,ఎల్లయ్య రాజీవ్ బాను మల్లేష్ యాదవ్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు..

## బిసి జేఏసీ బంధుకు కాంగ్రెస్ మద్దతు

**బందు లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్**

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్):



జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిసి రిజర్వేషన్ కొరకు బిసి సంఘాల జేఏసీ చేపట్టిన తెలంగాణ బంద్ కి మద్దతుగా ఈరోజు గద్వాల జిల్లా ఓబీసీ చైర్మెన్ నల్లారెడ్డి గారి అధ్యక్షతన ఎర్రవల్లి మండల అధ్యక్షుడు వెంకటేష్ మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అంతా కలిసి ఎర్రవల్లి లో బంధు నీ విజయవతం చేశారు ,ఈ బంధు లో వ్యాపారస్థులు,అంతా సహకరించి బీసీలకు మద్దతు పలికారు ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్ గారితో పాటు,వివిధ మండలాల మండల అధ్యక్షులు,మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప,గ్రంథాలయ కమిటీ చైర్మెన్ నీలి శ్రీనివాస్,సీనియర్ నాయకులు నల్లారెడ్డి,జోగుల రవి,కుమార్, యితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.!!

## నూతన గద్వాల స్పెషల్ బ్రాంచ్ సీఐ రవి ని కలిసిన అనిల్ శర్మ మరియు కేటి దొడ్డి మండలం వైస్ ప్రెసిడెంట్ అశోక్

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్):



జోగులాంబ గద్వాల జిల్లాకు నూతనంగా వచ్చిన స్పెషల్ బ్రాంచ్ సిఐ రవి నీ జిల్లా ఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి విశాలా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన బీచుపల్లి పుష్కర ఘాట్ క్షేత్రం పురోహితులు అనిల్ శర్మ మరియు కేటి దొడ్డి మండలం బిజేవైఎం వైస్ ప్రెసిడెంట్ అశోక్

## మెదక్ జిల్లాలో బీసీ బంద్ విజయవంతం

మెదక్ జిల్లా, ప్రతినిధి బాలా గౌడ్(శుభోదయం న్యూస్):



ఈరోజు తెలంగాణ బీసీ బందు పిలుపుమేరకు మెదక్ జిల్లా రామాయంపేట తూప్రాన్ నర్సాపూర్ గుమ్మడిదల పలు నగరాల్లో బీసీ నాయకులు ఉదయం 4 గంటల నుండి బందులో పాల్గొనడం గమనార్ధం వివిధ కిరణా షాపులు బట్టలు దుకాణాల ప్రతి ఒక్క షాపు యజమానులు బిసి బందుకు సహకరించి బంధు బందులో పాల్గొని విజయవంతం చేయడం బీసీ బంద్ పార్టీలకతీతంగా టిఆర్ఎస్. కాంగ్రెస్ బిజెపి పెద్ద సంఖ్యలో జన పాల్గొన్నారు

## జహీరాబాద్ లో బంద్ డిపోకు పరిమితమైన బస్సులు

సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి అనిల్(శుభోదయం న్యూస్):



జహీరాబాద్ లో బీసీ బంద్ ప్రశాంతంగా జరిగింది, 42% శాతం రిజర్వేషన్ సాధన కోసం చేపట్టిన రాష్ట్ర బందు లో భాగంగా పట్టణంలోని ఆర్టీసీ బస్సులు డిపోకే పరిమితమ య్యాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు, ప్రైవేట్ వాహనాల్లో రాకపోకలు కొనసాగించారు, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

సిద్దిపేట జిల్లా, ప్రతినిధి ( శుభోదయం న్యూస్):




చేసిన అప్పులు తీర్చలేక, పెరిగిన ఆర్థిక ఇబ్బందులతో ఒక వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన దుబ్బాక పట్టణంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్ఐ కీర్తి రాజు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన జమున గారి ప్రవీణ్ కుమార్ (33) వ్యవసాయంతో పాటు వరి కోత యంత్రం డ్రైవర్గా పనిచేస్తూ, భార్య, ఇద్దరు పిల్లలు, వృద్ధులైన తల్లిదండ్రులు, ముగ్గురు సోదరులతో కలిసి జీవనం కొనసాగిస్తున్నాడు.గత కొంతకాలం క్రితం వ్యవసాయ నిర్వహణతో పాటు ఇతర అవసరాల నిమిత్తం దాదాపు 8 లక్షల వరకు అప్పు చేశాడు. దీనితో చేసిన అప్పులు తీర్చలేక, తీవ్ర ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి వారి వ్యవసాయ పొలం వద్ద జీవితం మీద విరక్తి చెందిన ప్రవీణ్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కొంత సమయం తర్వాత గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.అక్కడికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని శవపరీక్ష కోసం దుబ్బాక 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య భవాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

## బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన వాళ్లే రోడ్లమీదికి రావడం విడ్డూరం

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్):



బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ కు బాసు హనుమంతు నాయుడు గారు మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా గద్వాల్ పట్టణంలో బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో ప్రధాన కూడిలో పార్టీ నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్లి,వ్యాపార సంస్థలను బంద్ చేపించి,రాష్ట్ర బందును విజయవంతం చేశారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**

కామారెడ్డి డిక్లరేషన్ కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు..డిల్లీలో పోరాటం చేయాల్సిన కాంగ్రెస్ గల్లీలో డ్రామాలు ఆడుతుందని ఎద్దేవా చేశారు.దొంగే దొంగ అన్నట్లు చట్టసవరణ చేసి 9షెడ్యుల్ లో చేర్చాల్సిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బంద్ లో పాల్గొనడం విడ్డూరంగా ఉందని అన్నారు.బీసీలకు రిజర్వేషన్లు కల్పించే విషయములో కాంగ్రెస్,బిజెపిల కపట నాటకం ప్రజలు చూస్తున్నారని తగిన సమయంలో వాళ్ళు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట్రాములు చక్రధర్ రావు బీచుపల్లి మోనేష్,కురవ పల్లయ్య వెంకటేష్ నాయుడు,గంజిపేట రాజు జనార్ధన్ శ్రీరాములు శేఖర్ నాయుడు మహదేవప్ప నాగరాజు ముని మౌర్య ప్రహ్లాద్ తిరుమలేష్ జగదీష్ నరసింహులు గంగాధర్ రామ్మోహన్ యాదవ్ అంజి రవి అనిల్ చాకలి శ్రీనివాసులు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.!!

## బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందే

**శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ తరపున బీసీల బంద్ కు సంపూర్ణ మద్దతు**

పరిగి, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



దోమ మండల పరిధిలో ని గోట్ల చెల్క తాండ(మోత్కుల కుంట తాండ)ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాతులవత్ చందర్ నాయక్. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేననిదోమ మండల పరిధిలో ని గోట్లచెల్క తాండ(మోత్కుల కుంట తాండ) ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాతులవత్ చందర్ నాయక్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధనకై బీసీ సంఘాల ఆధ్వర్యంలో దోమ మండల కేద్రం లో శనివారం నాడు బీసీల బంద్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు తెలియజేశామని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కేల అందరూ ఐక్యతతో ముందుకు సాగాలని వారు తెలియజేశారు.....

## ధరూర్ మండల కేంద్రంలో తెలంగాణ బిసి బంద్ విజయవంతం

**బిసి లకు 42% రిజర్వేషన్ కల్పించే వరకు పోరాటం అగదు**

గద్వాల్, జిల్లా ప్రతినిధి రమేష్(శుభోదయం న్యూస్):



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ధరూర్ మండల కేంద్రంలో బిసి జెఎసి, అఖిలపక్ష,బహుజన ప్రజాసంఘాల అధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ వాణిజ్య,వ్యాపార సంస్థలు, ప్రైవేట్ విద్యాలయాలు బంద్ చేయడం జరిగింది.అనంతరం అఖిలపక్ష జిల్లా నాయకుడు ధరూర్ రవి,స్వేరో నాయకులు శ్రీనివాస్ మహారాజ్ మాట్లాడుతూ బిసి లకు 42% రిజర్వేషన్లను సాధించుకునేందుకు ఐక్యంగా ఉద్యమిద్దామని తెలంగాణ బంద్ బిసిల హక్కు 42 శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలన్నారు, బిసి లను నిర్లక్ష్యం చేయడం సమాజానికి అన్యాయం,రాజకీయ,విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని,ఈ ఉద్యమం బీసీల న్యాయహక్కుల కోసం,ఏ పార్టీకి వ్యతిరేకం కాదని, అన్ని వర్గాలు, అన్ని కులాలు, అన్ని రాజకీయ శక్తులు కలసి బీసీల సాధనలో భాగస్వాములై కలిసికట్టుగా బిసిల రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పటేల్ శ్రీనివాసులు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ నాయుడు, అబ్రహం సీతారాములు, మల్లికార్జున్ రెడ్డి,బరాస ఆంజనేయులు ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటన్న సత్యన్న,వినోద్,దేవదాసు తదితరులు పాల్గొన్నారు..

## బిచ్కుందలో విజయవంతంగా బీసీ బంద్ బీసీ రిజర్వేషన్ కు మద్దతు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

జుక్కల్, ఆర్ సి ప్రతినిధి - సయ్యద్ అతిక్(శుభోదయం న్యూస్):



కామారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం రాష్ట్రవ్యాప్తంగా పిలుపునిచ్చిన తెలంగాణ బంద్ లో భాగంగా, బిచ్కుంద మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దఎత్తున పాల్గొని బిచ్కుంద శివాజీ చౌరస్తా నుండి కొత్త బస్టాండ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు దీక్షలో పాల్గొన్న సీమ గంగారాం మాట్లాడుతూ, బీసీ వర్గాల రాజకీయ, సామాజిక సాధికారత కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. బీసీ వర్గాల జనాభాకు అనుగుణంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం న్యాయసమ్మతమైన డిమాండని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్, ఉపాధ్యక్షుడు రవి పటేల్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్ పటేల్, మాజీ సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి, బిచ్కుంద పట్టణ అధ్యక్షుడు సాయిల్ సెట్ కార్,మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాలుగోన్నారు.

## రిజర్వేషన్ల కు చట్ట బద్దత కల్పించాలి

**మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు కె. రాజిరెడ్డి**

పరిగి, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):




బీసీ లకు నలబై రెండు శాతం రిజర్వేషన్లకు చట్ట బద్దత కల్పించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి అని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి తో పాటు పలు పార్టీల నాయకులు పేర్కొన్నారు. శనివారం బీసీ బందు కు మద్దతు గా దోమ మండల కేంద్రం లో జరిగిన నిరసన కార్యక్రమం లోమాజీ జడ్పీటీసీ బీసీ నేత బోయిని లక్ష్మయ్య, కాంగ్రెస్ బీఆరెస్ బీజేపీ పార్టీల అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి,గోపాల్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం,రాజగోపాల్ చారి, చైర్మన్ యాదవ రెడ్డి, మాజీ గ్రాంతలయా డైరెక్టర్ యాదయ్య గౌడ్, రమేష్ గౌడ్, రామన్న మాదిగ, మ్యాకల యాదయ్య తదితరులు మాట్లాడారు జనాభా ఆధారంగా రిజర్వేషన్ లు ఇవ్వాలని కోరారు అన్ని పార్టీల నేతలు కలిసి బీసీ రిజర్వేషన్ పెంపు పై దృష్టి పెట్టాలని కోరారు. బీసీ నేతలు అంత కలిసి బీసీ కులాల వారిని అన్ని సబ్ క్యాస్టులను కలుపుకొని ఒక ప్రణాళిక ప్రకారం నిరసన కార్యక్రమ ప్రణాళిక తో నిరసనలు తెలిపి తమ హక్కులను సాధించు కోవాలి అని రాజిరెడ్డి బీసీ నేతలను కోరారు....

# బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నది బిజెపినే.






**జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ**

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్) :

బీసీలపై బీజేపీ ప్రభుత్వ నిరంకుశ ప్రవర్తనను నిరసిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే 42 శాతం బీసీల రిజర్వేషన్ అమలుపరిచేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ పాల్గొన్నారు...ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులతో పాటు గద్వాల కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం నుంచి మోటార్ సైకిల్ ర్యాలీ చేపట్టి ఏరియా ఆసుపత్రి, రాజీవ్ మార్గ్,చేపల మార్కెట్, క్రిష్ణారెడ్డి బంగ్లా మీదుగా గాంధీ చౌక్,వైఎస్ఆర్ కూడలి,ఆర్టీసి బస్టాండ్,క్రిష్ణవేణి చౌక్ ర్యాలీగా చేరుకుని బంద్ విజయవంతం చేయడం జరిగింది.. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమే రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా అడ్డుకుంటుందని ఆ పార్టీ నైజాం రాష్ట్ర ప్రజలకే కాకుండా దేశం మొత్తం తెలిసిందని సరితమన్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలంటూ అఖిలపక్షం బీసీ జేఏసీ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ బీసీల వైపు ఉద్యమించడానికి సిద్ధంగా ఉందన్నారు... కాంగ్రెస్ పార్టీ అగ్రనేత పార్లమెంటు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి,పార్టీకి చిత్తశుద్ధి ఉందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు పట్ల బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని,బీసీలకు న్యాయం జరిగేంత వరకు తమ ఉద్యమం కొనసాగించేందుకు బీసీలు ఐక్యతగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సరితమ్మ పేర్కొన్నారు. ప్రజాస్వామికమైన డిమాండ్ కోసం చేపట్టిన బీసీ బంద్ కు ఎస్సీ, ఎస్టీ,ముస్లిం మైనారిటీ బహుజన కులాలు మద్దతుగా నిలుస్తోందైన గమనించి బిసి బిడ్డలు బిసి రిజర్వేషన్ల కోసం ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించాలని సరితమ్మ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బిసి ఎస్సీ ఎస్టీ మైనారిటీ సీనియర్,యువజన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్లను ఇవ్వాలన్న బీసీ సంఘాల డిమాండ్ న్యాయమైన డిమాండ్

పరిగి, రిపోర్టర్(శుభోదయం న్యూస్):

శనివారం నాడు దోమ మండల కేంద్రంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చేపట్టిన రాష్ట్ర బంధు కు కాంగ్రెస్ పార్టీ తరపున సంపూర్ణ సంఘీభావం తెలుపుతూ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయకుమార్ రెడ్డి.. పార్టీ ప్రముకులు.. నాయకులు కార్యకర్తల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలన్న బీసీ సంఘాల డిమాండ్ న్యాయమైన, ధర్మం అయిన డిమాండ్ అని అన్నారు. బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన అన్నారు. బిసి సంఘాలన్నీ ఏకతాటిపై ఉండి రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్య బద్దంగా.. శాంతియుత పోరాటాల ద్వారా బీసీలకు తమ వాటా దక్కేంతవరకు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో.. అన్ని పక్షాక మద్దతు తో బిల్లును పాస్ చేసి రాష్ట్ర గవర్నర్ కు పంపించిందని




తరువాత చర్యలు ముందుకు సాగేటట్టు రాజ్యాంగ వ్యవస్థల పై వత్తిడి వచ్చే తట్టు .. ఉద్యమించాలని కోరారు... బీసీలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో చట్టం చేసి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి తెలంగాణ రాష్ట్ర బీసీలకు న్యాయం చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు...

# హై కోర్ట్ లో ఉన్నటువంటి 42% బీసీ రిజర్వేషన్ ను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి

మంగపేట మండల, రిపోర్టర్- తులసి(శుభోదయం న్యూస్):

ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రం లో శనివారం రోజున బీసీ రిజర్వేషన్ హై కోర్ట్ లో ఉన్న 42% రిజర్వేషన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలనీ బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు రాజుపేట నుండి కమలాపురం అంబెడ్కర్ సెంటర్ వరకు సుమారు రెండు వందల టువీలర్ బండ్లతో ర్యాలీ నిర్వహించడం జరిగింది.మంగపేట మండలంలో అన్ని షాపులు స్కూల్ లు సంపూర్ణ బంద్ చేయడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వలు 42% రిజర్వేషన్ అమలు చేయకపోతే రాబోయే రోజులలో బీసీ జేఏసీ సంఘాలు తగిన గుణపాఠం చెప్పుతాం అని బీసీ జేఏసీ ప్రజా సంఘాలు మరియు ఎమ్మార్పియస్ మాల మహానాడు నాతికన కుల సంఘాలు బీజేపీ, బి ఆర్ ఎస్ రాజకీయ పార్టీలు మద్దతుగా తెలుపడం జరిగింది ఎన్నో దశబ్దలుగా బీసీ రిజర్వేషన్ లేక ఇబ్బదులకు గురి అవుతున్నాం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్



అమలు చేసి మమ్ములను రాజ్యాధికారం లోనికి తీసుకెళ్ళేవిదంగా బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఇట్టి బంద్ ర్యాలీ కార్యక్రమం లో అన్ని కులాల నాయకులు మరియు అన్ని పార్టీ నాయ కులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కారిక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. తదాంతరం కమలాపురం లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించ డం జరిగింది.ప్రతి వర్గానికి సమాన హక్కులు ఇవ్వాలని స్పష్టంగా పేర్కొంది. బీసీ వర్గాలు కూడా ఈ దేశ నిర్మాణం లో, అభివృద్ధిలో కీలకమైన పాత్ర పోషించాయి. అయితే రాజకీయంగా, ఆర్థికంగా, విద్యలో వెనుకబడిన బీసీ వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వడం రాజకీయ ఉపకారం కాదు రాజ్యాంగబద్ధమైన హక్కు.డాక్టర్ అంబేద్కర్ గారి దృష్టిలో "సమాజంలో వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక రక్షణ" అవ సరం అని ఆర్టికల్ 15(4), 16(4), 340 వంటి రాజ్యాంగ ఆర్టికల్స్ ద్వారా స్పష్టంగా చెప్పారు.ఆర్టికల్ 15(4) సామాజి కంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక ప్రణాళికలు ఆర్టికల్ 16(4) ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ హక్కు ఆర్టికల్ 340 వెనుకబడిన వర్గాల కమిషన్ ఏర్పాటు ఇది బాబాసాహెబ్ చూపిన సమానత్వం మార్గం. ఇప్పుడు తెలంగాణలో 42% బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రజాస్వామ్యానికి శక్తివంతమైన సంకేతం.కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లుకు ఆమోదం ఇవ్వడం ద్వారా బీసీ వర్గాలపై న్యాయం చేయాలి. ఇది రాజకీయ నిర్ణయం కాదు, రాజ్యాంగ కర్తవ్యము.

# బిసి రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం చేద్దాం

**విశ్రాంత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కాశీనాథ్ దేశాయ్**

జుక్కల్, ఆర్ సి ప్రతినిధి - సయ్యద్ అతిక్ (శుభోదయం న్యూస్):

కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద బీసీ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది బిసి లకు 42శాతం రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం చేద్దామని విశ్రాంత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కాశీనాథ్ దేశాయ్ అన్నారు.ఆయన శనివారం పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో బిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా, బంద్ కార్యక్రమాలలో పాల్గొని ప్రసంగించారు.తెలంగాణ సాధన కోసం ఎలాగైతే సబ్బండ వర్గాలు ఏకమై తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామో అదేవిధంగా బిసి రిజర్వేషన్లను కూడా సాధించు కొందామని ఆయన పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ను శాసన సభలో ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్రప్రభుత్వ ఆమోదం కోసం పంపడం జరిగిందని ఆయన తెలిపారు. కేంద్రం కూడా బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలని,ఇది తెలంగాణలో బీసీలందరి కోరిక అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు



చిప్ప మోహన్ మల్లప్ప పటేల్ శ్యామప్ప మొగలా గౌడ్ ఇందిరమ్మ, అహ్మద్,బిఆర్ ఎస్ నాయకులు విజయ్ దేశాయ్, జాఫర్ షా,బీజేపీ మండల అధ్యక్షులు సుభాష్, ఉపాధ్యక్షులు ప్రేమ్ సింగ్, నాయకులు తానాజీ, రమేష్, మల్లికార్జున యాదవ్, బోడి రాజు, కుమార్ సింగ్, దేవి సింగ్, రామ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

## నేడు గోదావరిఖనిలో దసరా మరియు దీపావళి ఉత్సవాల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

రామగుండం మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



కాంగ్రెస్ పార్టీ నాయకులతో సంబంధిత అధికారులతో కలిసి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం సందర్శించిన ఎం ఎస్ రాజ్ ఠాకూర్. తేదీ 19.10.2025 రోజున సాయంత్రం 6 గంటలకు అంగరంగ వైభవంగా జరిగే దసరా మరియు దీపావళి ఉత్సవాల సందర్భంగా శనివారం రోజున గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం ను ఏర్పాట్లను పరిశీలించారు. వీరి వెంట పోలీస్ మరియు సింగరేణి మరియు ఎన్ టి పి సి సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులున్నారు.

## మండల వ్యాప్తంగా ప్రశాంతంగా బీసీ బంద్

బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):



రాష్ట్ర వ్యాప్తంగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కావాలని బీసీ సంఘ్ నాయకుల బంద్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అఖిల పక్షం ఆధ్వర్యం లో బీర్కూర్ మండలం వ్యాప్తంగా ప్రాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం లో మద్దతు ప్రకటించిన అధికార పార్టీ కాంగ్రెస్, బిఆర్ఎస్, మరియు బీసీ సంఘం నేతలు కాంగ్రెస్ పార్టీ నాయకు లు మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పి.సి.సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మద్దతిస్తూ బీసీ బంద్ లో పాల్గొనడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు,సహకార సంఘం అధ్యక్షుడు ఇంగు రాములు,మాజీ ఎంపీపీ రఘు,మాజీ ఎంపిటీసీ సందీప్,నాయకులు అవారి గంగారాం,శశికాంత్,బసవరాజు పటేల్, లాయర్, విట్టల్,రఘు,హైమద్ లు పాల్గొన్నారు.

## బీర్కూర్ లో బీసీ బంద్

బీర్కూర్, మండలం రిపోర్టర్(శుభోదయం న్యూస్):



రాష్ట్ర వ్యాప్తంగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కావాలని బీసీ సంఘ్ నాయకుల బంద్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అఖిల పక్షం ఆధ్వర్యం లో బీర్కూర్ మండలం వ్యాప్తంగా ప్రాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం లో మద్దతు ప్రకటించిన అధికార పార్టీ కాంగ్రెస్, బిఆర్ఎస్, మరియు బీసీ సంఘం నేతలు కాంగ్రెస్ పార్టీ నాయకు లు మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పి.సి.సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మద్దతిస్తూ బీసీ బంద్ లో పాల్గొనడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్, బిఆర్ఎస్, బీసీ సంఘ్ నాయకులు పాల్గొన్నారు.

## బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణి చేసిన దుర్గం ప్రభాకర్ కరుణశ్రీ

అడ్డగూడూర్ మండలం(శుభోదయం న్యూస్):



స్థానిక నేరేడుచర్ల మండల కేంద్రం లోని రాంపురంలో ఇటీవల కాలంలో ప్రమాద వశత్తు కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో శ్రీరాముల వెంకటేశ్వర్లు నాగమ్మ వాళ్ళ ఇల్లు లోపల వస్తువులు, దుస్తులు, మొత్తం కాలి బూడిదై దాదాపు అందదు ఒకటి యాభై లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగిందనీ,ఈ సందర్భంగా రాపోల్ నవీన్ మాట్లాడుతూ వీళ్ళు నిరుపేద కుటుంబం వారి యొక్క స్థితి గతులు చూసి హృదయం కలిచివేశిందని పేద కుటుంబం రెక్కడితేనే డొక్కాడుద్దని, చాలా విచారం వ్యక్తం చేశారు.ఆ రోజు శ్రీరాముల వెంకటేశ్వర్లు పాపను సూర్యాపేట హాస్టల్ లో చేర్పించడానికి వెళ్లగా భార్య శ్రీరాముల నాగమ్మ కూలిపనులకు వెళ్లిందని, వారికి నలుగురు సంతానం ఇద్దరు అబ్బాయిలు, ఇద్దరు అమ్మాయిలు పెద్ద పాప శ్రావణి (20),గోపి (18) సంధ్య (14) చిన్న బాబు అశోక్ (10) కాగా చిన్న బాబు బజారులో పిల్లలతో ఆడుకుంటున్నారు అనీ, దేవుని వలన ఎవరికీ ప్రాణ హాని జరుగలేదని అన్నారు.ఈవిషయం తెలుసుకున్న బేతెస్థ పౌండషన్ చైర్మన్ దుర్గం కరుణ శ్రీ ప్రభాకర్ దుప్పట్లు, దుస్తులు, బియ్యం,కిరాణా నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో రాపోల్ నవీన్, మాతంగి పీటర్, బుడిగే నాగరాజు, పోలకట్ల ధర్మయ్య, తక్కెళ్ళ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా రామగుండంలో బంద్ విజయవంతం

**నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి కందుల సంధ్యారాణి**

గోదావరిఖని టౌన్, రిపోర్టర్(శుభోదయం న్యూస్):

బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బంద్ పిలుపునివ్వడం జరిగింది.ఈ బంద్‌కు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర స్థాయిలో సంపూర్ణ మద్దతు ప్రకటించిన నేపథ్యంలో రామగుండం నియోజక వర్గంలో బిజెపి ఇంచార్జీ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 7:00గంటలకు గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద నుండి బంద్ కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు గోదావరిఖని పరిసర ప్రాంతాల్లో వర్తక వ్యాపారులను, పౌరులను స్వయంగా కలిసి బంద్‌కు సహకరించాలని కోరారు.తమ డిమాండ్ న్యాయ సమ్మతమైనదని అవగాహన కల్పిస్తూ, అందరూ స్వచ్ఛందంగా దుకాణాలు, వ్యాపార సముదాయాలను మూసివేసి బంద్ విజయవంతం చేయడంలో భాగస్వాములయ్యారు.బంద్ కార్యక్రమం పూర్తిగా శాంతియుతంగా సాగింది.బిజెపి కార్యకర్తలు బీసీలకు న్యాయం జరగాలని నినాదాలు చేస్తూ ప్రజల్లో బీసీ రిజర్వేషన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం అన్నారు.బీజేపీ



ఎల్లప్పుడూ బీసీల హక్కుల కోసం కట్టుబడి ఉందని తెలియజేశారు.బీసీ వర్గాలు సామాజిక, ఆర్థికంగా ముందుకు సాగాలంటే రిజర్వేషన్ హక్కు అత్యవసరం అనితెలిపారు. ప్రభుత్వం వెంటనే ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలి అని తెలియజేశారు.ఈ బంద్ విజయవంతం కావడానికి రామగుండం ప్రజలు చూపిన సహకారం పట్ల కందుల సంధ్యారాణి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ముస్కుల భాస్కర్ రెడ్డి,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల నరహరి,మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, గుండ బోయిన భూమన్న, బోడకుంట సుభాష్ ,మాజీ కార్పొరేట్ పిడుగు కృష్ణ,మాజీ మండల అధ్యక్షుడు కోడూరి రమేష్, బండారి శ్యామ్,మాడ ప్రభాకర్ రెడ్డి, జక్కన బాలు, పులి విష్ణు వర్ధన్ రెడ్డి,అందె రాజ్ కుమార్, మెరుగు శ్రీనివాస్, గొల్లూరు పురుషోత్తం,మిడివెల్లి అంజి, బూడిద హర్ష, జక్కులపద్మ బుంగమహేష్ ,బియ్యాల మహేందర్, శిలారపు కళ్యాణ్ ,గుంపుల వంశీ తధితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల అమలుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మెమొరాండం సమర్పించడం జరిగింది





జిన్నారం(శుభోదయం న్యూస్):

రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ వర్గాలను మోసం చేసింది. కామారెడ్డి డిక్లరేషన్‌లో 42% రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత తానే కేసులు వేయించి కోర్టు స్టేఇచ్చే పరిస్థితి తీసుకువచ్చి దొంగే దొంగ దొంగా అన్నట్లుగానే బీజేపీ, కాంగ్రెస్ పార్టీల తీరుపై నిరసిస్తూ బీసీ సంఘాల పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశాల మేరకు జిన్నారం మున్సిపల్ కేంద్రంలో ధర్నా మరియు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. బీసీ వర్గాల న్యాయం కోసం ప్రభుత్వం వెంటనే బీసీ బిల్లును అమలు చేయాలి. బీసీలకు చట్టబద్ధ రక్షణ కల్పించాలి. 9వ షెడ్యూల్‌లో చేర్చాలని బిఆర్ఎస్ తరుపున డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు శివరాజ్,మాజీ సర్పంచులు జనార్దన్,మాజీ ఎంపిటీసీ శ్రీనివాస్ రెడ్డి,నరేందర్,బేలె కృష్ణ, సింహారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఆది ఆంజనేయులు, శ్రీనివాస్ గౌడ్,మంద రమేష్, బండి శ్రీకాంత్ గౌడ్, బ్రహ్మేందర్ గౌడ్,మండల బిఆర్ఎస్ యువత అధ్యక్షుడు ఆదిరామకృష్ణ, బీసీ సెల్ అధ్యక్షుడు రావుల ఆంజనేయులు, నిఖిల్ గౌడ్, ఈద్గాని మల్లేష్,జింక దేవేందర్,రాయిని శ్రీను మ్యాదరి సత్యనారాయణ, రావుల రాజు, లక్ష్మణ్, ప్రవీణ్ గౌడ్ శ్రీనివాస్, కత్తుల రవి, శ్రీశైలం, నవీన్ కుమార్, వెంకట్, బిక్షపతి వీరేష్, మధు, రాజు, భాస్కర్ శ్రీకాంత్, శేఖర్, విట్టల్, రామ్ చందర్, పాల్గొన్నారు.

# క్రీడల సంగమంగా పటాన్చెరు రాష్ట్ర స్థాయి పోటీలు ఘనంగా ముగింపు





పటాన్చెరు(శుభోదయం న్యూస్):

సంగారెడ్డి జిల్లా పటాన్చెరులో మూడు రోజుల పాటు జరిగిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ మరియు వాలీబాల్ పోటీలు భవ్యంగా ముగిశాయి. పటాన్చెరు మైత్రి మైదానంలో నిర్వహించిన ఈ పోటీల్లో రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్ 14 బాలికల కబడ్డీ విభాగంలో మహబూబ్ నగర్ జిల్లా జట్టు ప్రథమ స్థానాన్ని సాధించగా, ఖమ్మం జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచింది. నల్గొండ మరియు వరంగల్ జిల్లాలు వరుసగా మూడవ, నాల్గవ స్థానాలు పొందాయి. అండర్ 14 బాలుర కబడ్డీ విభాగంలో మెదక్ జిల్లా జట్టు ఘన విజయం సాధించి మొదటి స్థానాన్ని దక్కించుకుంది. నల్గొండ జిల్లా రెండవ స్థానంలో నిలవగా, రంగారెడ్డి జిల్లా మూడవ స్థానాన్ని, మహబూబ్ నగర్ జిల్లా నాల్గవ స్థానాన్ని సాధించాయి. అలాగే అండర్ 17 వాలీబాల్ బాలుర విభాగంలో ఖమ్మం జిల్లా జట్టు ప్రథమ స్థానం, వరంగల్ జిల్లా ద్వితీయ స్థానం, రంగారెడ్డి జిల్లా తృతీయ స్థానం, మహబూబ్ నగర్ జిల్లా నాల్గవ స్థానాన్ని పొందాయి.ఫైనల్స్ అనంతరం జరిగిన సభలో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ పటాన్చెరును రాష్ట్ర మరియు జాతీయ స్థాయి క్రీడలకు ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడానికి ఆధునిక మైదానాలు, అత్యాధునిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు పటాన్చెరే ఆతిథ్యం ఇస్తుందని వెల్లడించారు. జాతీయ స్థాయిలో నిలిచే క్రీడాకారులకు పూర్తిస్థాయి ఆర్థిక సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని వీరేష్, జాతీయ ప్రధాన కార్యదర్శి జగదీష్ యాదవ్ పాల్గొని క్రీడల పట్ల ఎమ్మెల్యే జిఎంఆర్ చూపుతున్న ఆసక్తిని ప్రశంసించారు. పటాన్చెరులో క్రీడాకారులకు లభిస్తున్న మద్దతు వల్ల భవిష్యత్తులో జాతీయస్థాయిలో మరిన్ని స్థానాలు దక్కుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమం చివరగా విజేత జట్లకు బహుమతులు అందజేయడం జరిగింది.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి అనిల్ (శుభోదయం న్యూస్):

బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు, మద్దతుగా పట్టణంలోని వాణిజ్య, వ్యాపార, విద్యాసంస్థలు, స్వచ్ఛందంగా మూతపడ్డాయి. బీసీల జనాభా కు తగ్గట్టుగా రిజర్వేషన్లు ఇవ్వకపోవడం అన్యాయమని పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వెంకటేశం, మొగులయ్య, నాగభూషణం,తదితరులు పాల్గొన్నారు. వేలవేలబోతున్న జోగిపేట బస్ స్టాండ్ జోగిపేట బస్టాండ్ లో జనాలు లేకపోవడంతో నిర్మానుషంగా దర్శనమిచ్చింది, బీసీ తెలంగాణ బంద్ పాటించడంతో బస్టాండ్ వెలవెలబోయింది, వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వివిధ సంఘాల నాయకులు వీధుల్లో పర్యటిస్తూ బంద్ నిర్వహించారు.



## అడ్డగూడూర్ మండల కేంద్రం లో విద్యుత్ ఉద్యోగుల పల్లెబాట కార్యక్రమం

అడ్డగూడూర్ మండలం(శుభోదయం న్యూస్):




యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రం లో విద్యుత్ శాఖ సియండీ ఆదేశాల మేరకు పల్లెబాట కార్యక్రమం చేపట్టడం జరిగింది ఇందులో భాగంగా మండల కేంద్రం లో రహదారి వెంట ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ల చుట్టూ ఉన్న చెట్లను తొలగించడం జరిగింది, ఇరిగిన, ప్రమాదకర విద్యుత్ స్తంబాలు గుర్తించడం జరిగింది అని అడ్డగూడూర్ మండల ఏఈ ఉమా తెలిపారు అలాగే మండలం లోని అన్ని గ్రామాలలో పల్లె బాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు ఈ కార్యక్రమం లో లైన్ మెన్ లు బాలెంల దుర్గయ్య, వెంకన్న, కాంతారావు, ఉపేంద్ర చారి రామచంద్రయ్య వెంకటేశ్వర్లు శ్రీనివాస్ రెడ్డి, ఏయల్ ఏం లు మచ్చగిరి, వెంకటేష్ ఆర్టిజెన్ లు నర్సింహా, నరేందర్ రెడ్డి, లక్ష్మణ్, శ్రీను పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో బీసీ బంద్ శనివారం కొనసాగింది.

ములుగు జిల్లా, ప్రతినిధి నారాయణమూర్తి( శుభోదయం న్యూస్):



ములుగు జిల్లాలోని అన్ని మండలాలు బీసీ సంఘాల పిలుపు మేరకు ములుగు జిల్లా వ్యాప్తంగా బీసీ బందు జరిగినది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచాలని, బీసీ సంఘాలకు అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయి. ఉదయం మొదలుకొని సాయంత్రం నాలుగు గంటల వరకు బందు కొనసాగింది. రాష్ట్రంలో అధికార పార్టీ కాంగ్రెస్, బిజెపి పార్టీ, సిపిఐ, సిపిఎం పార్టీలు మరియు కుల సంఘాలు మద్దతు తెలిపినవి. ఒక పార్టీ మరొక పార్టీలపై విమర్శలతో బంధు ముగిసినది. సామాన్య ప్రజల ప్రయాణము యధావిధిగా బాధలు తప్పలేదు. బీసీ బిల్లు గవర్నర్ దగ్గర ఆగిపోయిందా లేక కేంద్రం వద్ద ఆగిపోయిందా అనేది పూర్తిగా ఎవరూ వివరించలేదు. బీసీ బిల్లు ఎవరి వద్ద ఆగిపోయింది అనే విషయం తేటతెల్లం కాలేదు గాని ఒకరినొకరు విమర్శించుకోవడం సరిపోయింది. బీసీ బందు ప్రజలపై బందా! ప్రభుత్వాలపై బందో తేలాల్సి ఉంది.

## బిసి ప్రజాసంఘం ఆధ్వర్యంలో బిసి బందు విజయవంతం

సంగెం మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బిసి ప్రజాసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సాంబయ్య అన్నారు.శనివారం రోజున స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పై హైకోర్టు స్టే ఇచ్చినందుకు నిరసనగా సంగెం మండల కేంద్రంలో బిసి ప్రజాసంఘం మండల అధ్యక్షుడు వేల్పుల అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు హోటల్లు జూనియర్ కాలేజీలు ప్రయివేట్ విద్యాసంస్థలు స్కూళ్లు ప్రశాంతంగా బంద్ నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..బీసీలకి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలన్నారు.బీసీ జనాభా 56 శాతం ఉంటే కేవలం 42 శాతం రిజర్వేషన్లు కల్పించినా కూడా కొంత మంది ఓర్వలేక పోతున్నట్లు తెలిపారు.కేవలం సర్పంచ్,ఎంపీటీసీ,వార్డు మెంబర్లకు కూడా ఓర్వకుండా కోర్ట్ లలో కేసులు వేసి నోటీకాడి ముద్దను లాగివేస్తున్నారని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో బిసి ప్రజాసంఘం రాష్ట్ర కార్యదర్శి వాసం సురేష్,రాష్ట్ర సెక్రటరీ వీరేశం,మండల నాయకులు మద్దూరి ఈశ్వర్,రాజు,రమేష్,అనిల్,శ్రీకాంత్,మల్లేషం,విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జెఏసి పిలుపు మేరకు మెదక్ జిల్లా వ్యాప్తంగా బీసీ బంద్ సంపూర్ణం

మెదక్ ,ప్రతినిధి బాలా గౌడ్(శుభోదయం):



బీసీ రిజర్వేషన్ కు మద్దతుగా జెఏసి పిలుపు మేరకు మెదక్ జిల్లా వ్యాప్తంగా బంద్ సంపూర్ణం. బీసీ రిజర్వేషన్ కు మద్దతుగా బిసి సంఘాల నేతలు నాయకులతో పాటు తెలంగాణలోని అన్ని పార్టీలకతీతంగా మెదక్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో ఎదుట ఉదయం నాలుగు గంటల నుండి మెదక్ జిల్లా బంద్ కు వాణిజ్య వ్యాపార సంస్థలు సంపూర్ణంగా మద్దతు ప్రకటించాయి. కాగా మెదక్ జిల్లా మండల కేంద్రమైన వెల్దుర్తిలో కాంగ్రెస్ టీఆర్ఎస్ సిపిఎం సిపిఐ ఎంఆర్పిఎస్ నాయకులు సంపూర్ణంగా మద్దతు తెలుపుతూ రోడ్లపైకి వచ్చి వాణిజ్య వ్యాపార సంస్థలను బందు చేయించి స్థానిక చౌరస్తా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ 42 అమలు చెయ్యాలని లేనియెడల ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ గౌడ్, తలారి మల్లేష్, కిష్టా గౌడ్, దండు రాములు తో పాటు పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.